

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 166 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 13, మే 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఆర్థిక అభివృద్ధిపైనే "అందరి "దృష్టి



● ఆర్థిక లేమిలో అభివృద్ధి కష్టం ● ప్రభుత్వ పాలన కొనసాగడానికి అదనపు సొమ్ము అవసరం ● రాష్ట్రమంతా అప్పులే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది ● సంక్షేమ పథకాలు తక్కువ మొత్తంలో అమలవుతున్నాయి ● ఆర్థిక భారం అధిగమించేది ఎలా ● స్వయాన ముఖ్యమంత్రులే అప్పు పుట్టడం లేదంటే అభివృద్ధి పరిస్థితి ఏంది ● ఆర్థిక అభివృద్ధికి మార్గాలు ఏమిటి ● దోసుకునుడు ఎక్కువయ్యాక ఖజానా ఖాళీ అవ్వదా ! ● డాక్టర్ బరిగెల శివ




**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆర్థిక వనరులను సమకూర్చుకోక తప్పదని డాక్టర్ బరిగెల శివ వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల ప్రత్యేక అమలు కోసం కావలసిన నిధులను బలోపేతం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలకు ఆర్థిక నిధులు అధిక సంఖ్యలో కొరతగా కనిపిస్తుంది అన్నారు. స్వయంగా తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎక్కడ అప్పు పుట్టడం లేదని బహిరంగంగా వెల్లడించినప్పటికిని రాష్ట్ర పాలనలో అభివృద్ధి సాధించాలంటే ఆర్థిక వనరులను ఏదో రకంగా అభివృద్ధి చేసుకోక తప్పదన్నారు. ఏ మాటకు ఆ మాట చెప్పుకోవాలి కానీ అభివృద్ధిలో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కన్నా చాలా ముందంజలో కొనసాగుతుందని తెలుగు రాష్ట్రాల అభివృద్ధి గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. శాంతి భద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కన్నా ఎంతో ముందుగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక దృష్టితో పాటు స్పష్టత ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అబద్ధాలకు నిలయంగా మారి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చతికలబడిపోతుందన్నారు. పరిశ్రమలను అభివృద్ధి చేసుకుంటేనే ఇరు రాష్ట్రాలకు ఆర్థిక వనరులు అభివృద్ధి జరిగే ఆస్కారం ఉందన్నారు. తెలుగు రాష్ట్రాలలో అత్యంత అధునాతనమైన సంస్థగా ఏర్పడిన హైడ్రా సాధిస్తున్న ఘనత దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తుందన్నారు. ప్రభుత్వ భూములపై నిర్దిష్టమైన ప్రణాళికలు అమలు పరుస్తూ రక్షిస్తున్న హైడ్రా దేశవ్యాప్తంగా ప్రశంసల విలువలు కురుస్తున్నాయన్నారు. భారతదేశ వ్యాప్తంగా తెలంగాణలో

- మిగతా 2లో..



# గాజాపై అమానుషదాడులు..

గాజా : సామాన్యుల ప్రజలను లక్ష్యంగా చేసుకొని గాజాపై ఇజ్రాయిల్ అమానుషదాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి నుండి ఆదివారం వరకు ఇజ్రాయిల్ చేపట్టిన దాడుల్లో తొమ్మిమంది మరణించారు. వారిలో అధికంగా మహిళలు, పిల్లలు ఉన్నారని స్థానిక ఆరోగ్య అధికారులు తెలిపారు. దక్షిణ నగరమైన ఖాన్‌యూనిస్‌లోని తాత్కాలిక శిబిరాలపై రెండు దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇద్దరు పిల్లలు సహా వారి తల్లిదండ్రులు మరణించారు. మూడవదాడిలో మరో పిల్లాడు మరణించాడని, మరో ఏడుగురు గాయపడ్డారని నాజర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ దాడులపై ఇజ్రాయిల్ స్పందించాల్సి వుంది. పదివారాలుగా గాజాలోకి సాయం వెళ్ల కుండా ఇజ్రాయిల్ అడ్డుకుంది. ఆహారం, మందులు మరియు ఇతర నిత్యావసరాలతో కూడిన దిగుమతులను రాకుండా అన్ని దారులను మూసివేసింది. ఆహార నిల్వలు తగ్గిపోతున్నాయని సహాయక బృందాలు పేర్కొన్నాయి. ఆకలితో అధికమంది మరణించవచ్చని హెచ్చరిస్తున్నాయి. సాయం అందేలా చూడాల్సిందిగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి పెంచాలని ప్రపంచదేశాలను కోరుతున్నాయి.

# గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ



**ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ**

**హైదరాబాద్,మే12(జై భీమ్ న్యూస్):**

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్సుల సేవలు అనన్య సామాన్యం

**రోగుల పాలిట వారు మాతృమూర్తులు**

**పలువరు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్**






# బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే

**ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు**

**వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు**

**మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు**

వివరాలు 2లో



# నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు**

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఆర్థిక అభివృద్ధిపైనే అందరి 'దృష్టి'

మొదటి పేజీ తరువాయి

మొట్టమొదటిసారి హైడ్రా పోలీస్ స్టేషన్ స్థాపించి దానికి కావలసిన ప్రత్యేక పోలీస్ బలగాల సిబ్బందిని అధికారులను కేటాయిస్తూ ఐజి స్థాయి అధికారి ఏవి రంగనాథ్ ఆధ్వర్యంలో సంస్థ ముందుకు నడుస్తుండడం హైదరాబాద్ ప్రాంతాన్ని పూర్తి రక్షణ వలయంలో కొనసాగించినట్లు అవుతుందన్నారు. హైదరాబాదును కాపాడుకోగలిగితే రాష్ట్రమంతా ఆర్థిక వనరులను ఏర్పాటు చేసుకోగలమన్నారు. ఒక రకంగా చెప్పాలంటే హైడ్రా వల్ల తెలంగాణ రాష్ట్రానికి వేలకోట్ల రూపంలో ఖరీదైన భూములు లభ్యమవుతున్నాయన్నారు. వాటితోపాటు ఆర్థిక అభివృద్ధి మార్గాలను ప్రభుత్వాలు ఏర్పరచుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూకబ్జాల వల్ల బాగుపడేది ఎవరంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. ప్రధానంగా రెవెన్యూ రిజిస్ట్రేషన్ మున్సిపల్ పోలీస్ శాఖలు తెలుగు రాష్ట్రాల్లో భూకబ్జాలతో నిండుకొని పోతున్నాయన్నారు. ఆర్థిక వనరులను దెబ్బ కొట్టడంలో భూకబ్జాలే ప్రధాన భూమిక పోషిస్తున్నాయన్నారు. అధికారులంతా కబ్జాదారులకు వెన్నుదండగా నిలుస్తూ రాజకీయ నాయకులకు కనుసంధాల్లో భూకబ్జాదారులకు రక్షణ వలయాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారితే ప్రజల బతుకులు మారి రాష్ట్ర బాగోగులు చక్కబడగలవని అతి బలంగా విశ్వసించిన ప్రజలకు సంపూర్తిగా న్యాయం జరగబడే విధంగా ఆర్థిక వనరుల సిద్ధపాటును ప్రభుత్వాలు మెరుగుపరచుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల సొమ్మును దోసుకునుడు ఎక్కువయ్యాక ఖజానా ఖాళీ అవ్వదా అంటూ ప్రశ్నించారు. కచ్చితంగా ప్రభుత్వాలు వృధాగా ఖర్చు చేస్తున్న అదనపు ఖర్చులను ఆదా చేయాల్సిందేనట్టు బలంగా చెప్పారు. ప్రజా ప్రయోజనార్థం అభివృద్ధి పనులు చేపట్టక తప్పదన్నారు. అభివృద్ధి పనుల కోసం భూసేకరణ చట్టాలు ప్రభుత్వాలకు బలంగా సహకరిస్తుండగా కోర్టులలో వేయబడిన కేసులకు సరియైన సమాధానాలు సకాలంలో అందించలేక ప్రభుత్వాలు పరిశ్రమల అభివృద్ధినీ పలు రకాల అడ్డంకాల చూపెడుతూ వాటన్నిటి దృష్ట్యా అభివృద్ధి పనులను ఆపుదల చేస్తున్నారన్నారు. కేంద్రం నిధులు ఇస్తే ఆర్థిక అభివృద్ధికి డోకా లేకుండేదని స్పష్టం చేశారు. రెవెన్యూ కార్యాలయాలలో రెచ్చిపోతున్న దోపిడిని కట్టడి చేయడం ప్రభుత్వాల వల్ల కూడా కావడం లేదన్నారు. స్వయంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రమంతా రెవెన్యూ కార్యాలయంలో భూభారతికి సంబంధించిన నూతన చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని బలంగా ఆజ్ఞాపించినప్పటికిని ప్రతి జిల్లాలో అధికారులు అంతంత మాత్రమే అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. అంత పెద్ద చట్టం నూతనంగా ఉద్భవిస్తున్నప్పుడు సామాన్య ప్రజలకు రైతులకు భూముల రక్షణ ప్రభుత్వం ద్వారా ఏ విధంగా జరుగుతుందో ఇప్పటికే స్పష్టత రాలేకపోతుందన్నారు. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పైనే దృష్టి సారించే విధంగా నాయకులు కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల నిత్యవసరాలపై దృష్టి సారించడంలో తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తుంటే ఆంధ్ర ప్రభుత్వం వెనుకంచిలో నడుస్తుందన్నారు. ప్రజాసేవపై అధికారుల దృష్టి అదుపుతప్పుతుందని దానికి పూర్తి బాధ్యత పరిపాలన అధికారుల పరిపక్వత లోపమేనన్నారు. దానితోపాటు అధికారులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అసమర్థపు తీరును కొనసాగిస్తున్నారన్నారు. పరిశ్రమలు అభివృద్ధి చెందితేనే ఆర్థికంగా బలపడగలమనేది ప్రతి నాయకుడు గుర్తించక తప్పదన్నారు. ప్రభుత్వ శాఖల వారీగా అభివృద్ధిపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వలేకపోతున్నారన్నారు. పేదల సంక్షేమానికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వ పెద్దలు కొంతముందు చూపులు ప్రదర్శిస్తున్నప్పటికిని అధికారులు ప్రజాసేవకు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. ఇరు రాష్ట్రాల్లో సామాజిక వర్గాలకు అధికార పీఠాలు దక్కే విధంగా పెద్దపీట వేయడం ప్రజా సొమ్మును దోచుకోవడానికి పూర్తిగా ఆస్కారం ఉందన్నారు. ప్రజలు అధికారులు తీరును చూసి వెక్కిరిస్తున్నారన్నారు. ప్రజల విశ్వాసం ఇరు రాష్ట్రాల పార్టీల పైన ఏ విధంగా ఉంటుందో ప్రభుత్వాలు అంచనావేయలేక పోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో ఆర్థిక అభివృద్ధికి మూలాలు ఏవి అంటూ సూటిగా అడిగారు. రాష్ట్రానికి రావలసిన పెట్టుబడులను సకాలంలో తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగించాలన్నారు. దివ్యాంగుల సంక్షేమాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వానికి ప్రపంచ స్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. ఏ రాష్ట్రంలోనైనా పరిపాలన విషయాలకు వస్తే విద్య వైద్యం శాంతిభద్రతలు ప్రధానమైన శాఖలుగా కొనసాగించబడుతున్నాయని వాటిని అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయగలిగితే రాష్ట్రాల పాలనకు డోకా లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం హైదరాబాద్ ప్రాంతంలోని అత్యధిక ఆర్థిక వనరులను అభివృద్ధి చేసుకునే అవకాశాలు ఉన్నాయని వాటన్నిటిని ప్రభుత్వం ఉన్నతాధికారుల సమీక్షలో చర్చించి హైదరాబాద్ ప్రాంతంలోని నిధుల సేకరణతో ఆర్థిక అభివృద్ధిని సునాయాసంగా అధిగమించవచ్చునన్నారు. రెవెన్యూ మున్సిపల్ రిజిస్ట్రేషన్ శాఖల ద్వారా వస్తున్న ఆర్థిక రాబడి అంతంత మాత్రమే అన్నారు. పేద ప్రజలను రక్షించుకోవాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పక్కాగా అమలు పరిస్థితి తీరాలన్నారు. ఆర్థిక అసమానతలతో ఆర్థిక ఇబ్బందులతో ఇరు రాష్ట్రాలు కొట్టుమిట్టాడుతుంటే రాష్ట్రాల పరిపాలన ఏవిధంగా ముందుకు సాగగలదన్నారు. గతంలోనైతే ఆర్థికంగా స్థిరపడ్డ వాళ్ళు ఇరు రాష్ట్రాలకు అభివృద్ధి పనులలో ఆర్థికంగా సహాయపడే వాళ్ళున్నారు ప్రస్తుతం అలాంటిది ఎక్కడా చోటు చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత సైన్యం బలోపేతానికి తన జీతాన్ని ప్రకటించడాన్నీ అభినందించారు. అలాగే రాష్ట్రంలో స్థిరపడ్డ సంపన్నులు ఇతర దేశాలలో స్థిరపడ్డ సంపన్నులు ఆర్థిక కష్ట కాలంలో ప్రభుత్వాలకు సహకారంగా నిలుస్తూ రాష్ట్ర అభివృద్ధికి రానున్న కాలంలో సంపూర్తిగా సహకరించాలని కోరినారు. ఆర్థిక అభివృద్ధి మెరుగుపడితేనే రాష్ట్ర పాలనకు న్యాయం జరుగుతుందని దానికోసం ప్రభుత్వాలు తప్పకుండా కష్టపడతాయని ఆకాంక్షించారు. ఏ లక్ష్యం కోసమైతే తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో కొనసాగించబడాలని ప్రజలు కోరుకుంటున్నారు వాటిని పూర్తిగా అమలుపరిచి నిర్వహించడానికి ప్రభుత్వాలు కావలసినంత ధనాన్ని రావలసిన రూపాల్లో రాబట్టుకొక తప్పదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం సంపూర్ణ మద్దతు ఉన్నప్పటికీ పరిపాలనలో పూర్తి వెనుక వాడుతనాన్ని ప్రదర్శిస్తుందన్నారు తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం మద్దతు లేనప్పటికిని పరిపాలనలో దూసుకుపోతుందన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వ సంక్షేమంగా భావిస్తూ సామాన్య ప్రజల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వాలు నిజాయితీగా పని చేయాలని మనస్ఫూర్తిగా కోరారు.

## బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

**ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు**
**వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు**
**మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు**

**ఖమ్మం,మే12(జై భీమ్ న్యూస్):**

బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు**

**హైదరాబాద్,మే12(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు-ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

## నర్సుల సేవలు అనన్య సామాన్యం

**రోగుల పాలిట వారు మాతృమూర్తులు**
**పలువురు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్**

**గుంటూరు,మే12(జై భీమ్ న్యూస్):**

వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఉద్యమ నేత ఎంపీ ఈటెల రాజేందర్‌పై నోరు జారితే తోలు తీస్తాం

**కమలాపూర్ బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాస్**



**హైద్రాబాడ్ జై భీమ్ న్యూస్**

మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చిత్రపటాన్ని చెప్పు చీపురుతో కొట్టి దగ్ధం చేశారు బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మతిస్థిమితం లేక ఈటా రాజేంద్ర పై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీసీ నాయకుడైన ఈటెల రాజేందర్ కు సముచిత స్థానం కల్పించిందని గుర్తు చేశారు. ఉద్యమ నాయకునిగా, ప్రజా నాయకునిగా, ప్రజల మనిషిగా, ప్రజల కోసం కష్టించి పని చేసే వ్యక్తిగా అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తిని కొనియాడారు. గల్లి రౌడీకి ఉద్యమ నాయకునికి ఎంత తేడా ఉందో తెలుసుకొమ్మని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ వలిగే సాంబరావు, తుమ్మ శోభన్, మౌటం రమేష్ బాబు, జెరిపోతుల రమేష్, బిక్షపతి, ఉద్యమ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వంగపల్లి క్రాస్ రోడ్డులో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో పట్టుబడిన వాహనదారులపై కేసు నమోదు చేసి వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించారు. మద్యం తాగి వాహనం నడపడం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేస్తున్నట్లు కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్ గజగజ

న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని అంతం చేయడమే 'ఆపరేషన్ సిందూర్'లక్షమని భారత సైన్యం స్పష్టం చేసింది. తాము చేపట్టిన ఈ ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో పాక్‌లోని ఉగ్రవాదుల శిబిరాలు ఖాళీ అవుతున్నాయనిపేర్కొంది. పహల్గాంలో 26మంది అమాయకులను ముష్కరులు పొట్టన పెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాలకు చెందిన అధికారులు ఆదివారం మీడియా సమావేశంలో కీలక విషయాలను వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్( పిఒకె)లో 5,పాక్‌లో 4 ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేసినట్లు వారు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా సమాధానమివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరయిన సమాధానమివ్వాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్షం. సరిహద్దుకు అవతల ఉన్న ఉగ్రశిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్ర శిబిరాలపై దాడి చేశాం. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడులతో పాకిస్థాన్ గజగజలాడిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్షంగా దాడులకు దిగింది. అనంతరం దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకుంది. భారత్ చేపట్టిన'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా ఉగ్రవాదుల శిబిరాలపై జరిపినదాడుల్లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసి 814 హైజాకర్లు, పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు పలువురు హతమయ్యారు. వారిలో యూసఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు' అని ఆర్మీ డిజిఎంఓ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

## 40 మంది పాక్ సైనికులు మృతి

ఈ నెల 8,9 తేదీ రాత్రి భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ ప్రయత్నించింది. డ్రోన్లు, మానవ రహిత విమానాలు మనవైపు దూసుకువచ్చాయి. వాటినన్నిటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజుల పాటు కొనసాగిన దాడుల్లో 35నుంచి 40 మంది పాక్ సైనికులు మరణించి ఉంటారని అంచనా వేస్తున్నాం' అని డిజిఎంఒ పేర్కొన్నారు. భారత వాయుసేన, క్షిపణి రక్షణ వ్యవస్థలతో పాక్‌కు సైన్యం స్పష్టమైన సందేశం ఇచ్చింది. పాక్ దుస్సాహసానికి పాల్పడితే ఎలాంటి పరిణామాలు ఉంటాయో తెలియజేశాం. సైన్యం, వాయుసేన చర్యలకు అనుబంధంగా అరేబియా సముద్రంలో నౌకాదళం సర్వ సన్నద్ధంగా ఉంది. కశ్మీర్‌నుంచి గుజరాత్ వరకు సరిహద్దు నగరాలపై డ్రోన్ దాడులకు పాక్ ప్రయత్నించింది. గుంపులు, గుంపులుగా డ్రోన్లతో దాడులకు యత్నించిందని త్రివిధ దళ అధికారులు వెల్లడించారు.

## సంపాదకీయం

# తొలి వార్తా హరుడు...

నారదుడు దేవర్షి, సంగీతజ్ఞుడు. నిరంతరం లోక సంచారి. చేతుల్లో చిరుతలు, మహతి అనే వీణా ధారియై, హరి నామ సంకీర్తన చేస్తూ, నిరంతరం తిరుగాడడమే ఆయన పని. ఆయా ప్రాంతాల విశేషాలను అందరికీ తెలుపు తుంటాడు. ఆయన ఒక "ఆదర్శ పాత్రికేయుడు". మంచి చెడుల మధ్య జరిగే యుద్ధంలో ఆయనది ఎప్పుడూ ధర్మ పక్షమే. కృత, త్రేతా, ద్వాపర యుగాలన్నిటిలోనూ ఆయన ఉంటాడు. నారదుడి పేరు ప్రస్తావించని హిందూ పురాణం లేదు. అష్టాదశ పురాణాలు, రామాయణ, మహాభారతాల్లోనూ నారదుడు పాత్ర గురించి వివరించారు. నారదుని జన్మతిథి వైశాఖ బహుళ పాడ్యమి. ఈ తిథినాడే నారద జయంతిని జరుపు కునే సాంప్రదాయం ఉంది. నారదుడు మూడు లోకాల్లోను సంచరిస్తూ భక్తి మార్గాన్ని ప్రచారం చేస్తుంటాడు. ఎంతోమంది సాత్వికులకు అయన మోక్ష మార్గాన్ని చూపించాడు. ధర్మానికి అధర్మానికి జరిగే పోరాటంలో ఆయన తనదైన పాత్ర పోషిస్తుంటాడు. అయితే కొంతమంది మేధావులు, రచయితలు మాత్రం ఆయన్ను "కలహ భోజనుడు" గా "కలహ ప్రియుడు" గా అభివర్ణించారు. వాస్తవానికి, నిజం మాట్లాడే వారికి ఎప్పుడు కష్టాలే. "యదార్ధవాది లోక విరోధి". ఆధునిక కాలంలో కూడా సత్యాన్ని ధర్మాన్ని పాటించే వారంటే చిన్నచూపు. వారిని లోక విరోధులుగానే చూస్తారు. అనేక కష్టాలకు గురి చేస్తారు. నారద మహర్షి కూడా లోక కళ్యాణం కొరకు నిరంతరం తపించేవాడు. ముల్లోకాలలోనూ సంచరిస్తూ దేవ, మానవ, దానవులకు సందర్భాను సారంగా కర్తవ్య బోధ చేస్తుంటాడు. అయితే నారదుడిది ఒకటే లక్ష్యం. ధర్మం గెలవాలి. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. తెలుగు సాహిత్యం లోనూ, తెలుగు సినిమాల లోనూ నారదుని కలహ ప్రియత్వం, వాక్చతురత తరచు ప్రస్తావించ బడుతాయి. ఉపనిషత్తులు, పురాణములు, ఇతిహాసములలో నారదుని కథలు బహుళంగా వస్తాయి. నారదుని పాత్ర చాలా పురాణాలలో కనిపిస్తుంది. భాగవతం, ప్రథమ స్కంధంలో నారదుడు వేద వ్యాసునికి భాగవతం రచింపమని బోధిస్తాడు. ఈ సందర్భంలోనే నారదుడు తన పూర్వ గాథను వ్యాసునకు వివరిస్తాడు. రామాయణం, బాలకాండలో నారదుడు వాల్మీకికి ఉత్తమ పురుషుడైన శ్రీరాముని గురించి చెప్పి రామాయణం వ్రాయమనీ, అది ఆచంద్రార్కం నిలిచి ఉంటుందనీ ఆనతిస్తాడు. అలా చెప్పిన భాగమే సంక్షిప్త రామాయణంగా చెప్పబడుతుంది.మహా భాగవతం మొదటి స్కంధంలో నారదుడు తన గాథను స్వయంగా వేద వ్యాసునికి తెలిపాడు. తాను పూర్వ జన్మ పుణ్య కారణంగా హరికథా గానం చేస్తూ ముల్లోకాలలో సంచరింప గలుగుతున్నానని చెప్పాడు. పూర్వ కల్పంలో నారదుడు వేదవిదులైన వారింట పని చేసే ఒక దాసికి కుమారుడు. ఒకమారు అతడు చాతుర్మాస్య వ్రతం ఆచరించే కొందరు యోగులకు శ్రద్ధగా పరిచర్యలు చేశాడు. వారు సంతోషించి ఆ బాలునికి విష్ణుతత్వం ఉపదేశించారు. వారి దయవలన ఆ బాలుడు వాసుదేవుని అమేయ మాయా భావాన్ని తెలుసు కొన్నాడు. ప్రణవంతో కలిపి వాసుదేవ, ప్రద్యుమ్న, సంకర్షణ, అనిరుద్ధ మూర్తులను స్మరించి నమస్కరించి నట్లయితే సమ్యక్ దర్శనుడు అవుతాడని గ్రహించాడు. ఆయన తల్లి ఒకనాడు పాము కాటువల్ల మరణించింది. అప్పుడు నారదుడు అన్ని బంధముల నుండి విముక్తుడై అడవికి పోయి భగవత్స్వరూపాన్ని ధ్యానించడంలో నిమగ్నమై ఉంటాడు. ఏకాగ్ర ధ్యాన సమయంలో అతని మనస్సులో భగవత్స్వరూపం గోచరించింది. కాని మరుక్షణమే అంతర్థానమైంది. చింతాక్రాంతుడై నారదుడు అడవిలో తిరుగుతుండగా అతనికి దివ్యవాణి ఇలా ఆదేశమిచ్చింది – ఈ జన్మలో నీవు నన్ను పొందలేవు. కాని నా దర్శనం వల్ల నీ సందేహాలు తొలగి అచంచలమైన భక్తి చేకూరింది. ఈ శరీరం త్యజించిన పిమ్మట నా పార్షదుడవై నన్ను పొంద గలవు. – నారదుడు సంతుష్టుడై నిరంతరం హరి నామ జపం చేస్తూ కాలం గడిపి, అంతిమ సమయం ఆసన్నమైనపుడు తన దేహాన్ని త్యజించాడు. అనంతరం ప్రళయ కాలం సమీపించగా, ఒక సముద్రంలా ఉన్న ఆ జలరాశి మధ్యలో, నిద్రకు ఉపక్రమించిన బ్రహ్మ శ్వాసలో ప్రవేశించి, ఆయనలో లీనమయ్యాడు. వేయి యుగాల కాలం తరువాత బ్రహ్మ లేచి లోకాలను సృష్టించడం ఆరంభించినపుడు, బ్రహ్మ ప్రాణముల నుండి మరీచి మొదలైన మునులతోబాటు నారదుడు కూడా జన్మించాడు. కనుకనే నారదుని బ్రహ్మ మానస పుత్రుడయ్యాడు. అలా నారదుడు అఖండ దీక్షాపరుడై విష్ణువు అనుగ్రహం వలన నిరాటంకంగా సంచరించ గలుగు తుంటాడు. తాను స్మరించగానే నారాయణుని రూపం అతని మనసులో సాక్షాత్కరిస్తుంది...ఇలా తన కథ చెప్పి హరికథా గానంతో నిండి వున్న భాగవతాన్ని రచించమని నారదుడు వేద వ్యాసునికి ఉపదేశించాడు. మహా భారతం సభాపర్వంలో నారదుని గురించి.. వేదోపనిషత్తులను, పురాణాలను బాగా తెలిసినవాడు. దేవతలచే పూజితుడు. కల్పాతీత విశేషాల నెఱిగినవాడు. న్యాయ ధర్మ తత్వజ్ఞుడు. శిక్షా కల్ప వ్యాకరణాలు తెలిసిన వారిలో శ్రేష్టుడు. పరస్పర విరుద్ధములైన వివిధ విధి వాక్యాలను సమన్వయ పరచగల నీతిజ్ఞుడు. గొప్ప వక్త, మేధావి. జ్ఞాని, కవి, మంచి చెడులను వేరు వేరుగా గుర్తించుటలో నిపుణుడు. ప్రమాణముల ద్వారా వస్తు తత్వమును నిర్ణయించుటలో శక్తిశాలి. న్యాయ వాక్యముల గుణదోషముల నెఱిగినవాడు. బృహస్పతి వంటి విద్వాంసుల సందేహములు కూడా తీర్చగల ప్రతిభాశాలి. ధర్మార్థ కామ మోక్షముల యధార్ధ తత్వము నెరిగినవాడు. సమస్త బ్రహ్మాండముల యందును, ముల్లోకముల యందును జరుగు సంఘటనలను తన యోగబలముచే దర్శింప గలడు. సాంఖ్యయోగ విభాగములు తెలిసినవాడు. దేవ దానవులకు వైరాగ్యమును ఉపదేశించుటలో చతురుడు. సంధి విగ్రహ తత్వములు తెలిసినవాడు. కర్తవ్య, అకర్తవ్య విభాగము చేయగల దక్షుడు. రాజనీతికి సంబంధించిన ఆరు గుణములలో కుశలుడు. సకల శాస్త్ర ప్రవీణుడు. యుద్ధ విద్యా నిపుణుడు. సంగీత విశారదుడు. భగవద్భక్తుడు. విద్యాగుణనిధి. సదాచారములకు ఆధారమైనవాడు. లోకహితకారి. వ్యాసుడు రచించిన అష్టాదశ పురాణములలో నారద పురాణం ఒకటి. ఈ పురాణంలో 25,000 శ్లోకాలు ఉన్నాయి. నారద పురాణాన్ని నారదీయ పురాణం అని కూడా పిలుస్తారు. నారద పురాణంలో పూర్వార్థం, ఉత్తరార్థం అని రెండు భాగాలు ఉన్నాయి. పూర్వార్థం సంభాషణ సనక మహర్షికి నారదుడుకి మధ్య జరుగుతుంది. రెండవ భాగం అయిన ఉత్తరార్థంలో వశిష్ఠ మహర్షి వక్త, మాంధాత శ్రోత. ఈ పురాణంలో వేద వేదాంగాల గురించి, మంత్రముల గూర్చి, వివిధ దేవతా కవచాల గురించి చెప్పబడింది. ఉత్తర భాగంలో మోహిని రుక్మాంగద చరితం ఉంది. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. నారం అంటే జ్ఞానం. జ్ఞానం నిరంతర ప్రవాహితం. దేవలోకంలో ఉన్న అన్ని విద్యలు, విజ్ఞానమంతా మానవులకు చేరడానికి మాధ్యమం నారదుడే. ధ్రువుడు, ప్రహ్లాదుడు ఆదిగా ఎందరికో జ్ఞాన బోధ చేసి లోక కళ్యాణం వైపు నడిపించిందే ఆయనే. అసలు విష్ణుమూర్తి అవతారాల కారకుడు ఆయనే. ప్రస్తుత కాలంలో పాత్రికేయులు నారదుని ఆదర్శంగా గైకొని, జ్ఞాన పిపాసులై, తాము సముపార్జించిన విజ్ఞానాన్ని అందరికీ అందించే ప్రయత్నం చేయాలి. ధర్మం, న్యాయం, సత్యం ఆచరణకు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి. ఆ మార్గంలో పాత్రికేయులకు మహర్షి నారదుని జీవితం పరమ ఆదర్శం.

# అరుదైన గొప్ప సినిమా 'ఫూలే'

'ఫూలే' అరుదైన గొప్ప చిత్రం. సెన్సార్ వారు మోకాలడ్డినా, పరిమిత థియేటర్లు లభించినా ఆ సినిమా విజయయాత్రను అడ్డుకోవడం అసాధ్యం. చరిత్రను కలుషితం చేసే, వక్రీకరించే సినిమాల పరం పర సాగుతున్న దశలో 'ఫూలే' గొప్ప ఉపశమనం. కాచిగూడ చౌరస్తాలోని ఐనాక్స్‌లో సినిమా చూసినప్పుడు నాకు ఒక సంతోషదాయక అనుభవం ఎదురైంది. సినిమా ముగిసి దర్శకుడు అనంత్ మహాదేవన్ పేరు తెరపై కనబడగానే ప్రేక్షకులు చప్పట్లు చరిచారు. హీరో ప్రవేశానికి, అతని స్టంట్లకు చప్పట్లు కొట్టొచ్చు. కాని సినిమాను ఆసాంతం నిశ్శబ్దంగా చూసిన ప్రేక్షకులు ముగింపులో చప్పట్లు చరచడం చాలా అరుదు. అలాంటి అరుదైన స్పందనకు కారణం ఫూలే దంపతుల పోరాటం. ఆ పోరాటాన్ని చక్కగా తెరకెక్కించింది, అనంత్ మహదేవన్, ఆయన టీమ్. 'మహాత్మా ఫూలే' పేర 1954లో మరాఠీలో ఒక బ్లాక్ అండ్ వైట్ చిత్రం విడుదలైంది. దాన్ని హిందీలోకి కూడా డబ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేదర్కర్ చేసిన రచన ఆధారంగా, ప్రహ్లాద్ కేశవ్ ఆత్రే దర్శకత్వంలో ఆ చిత్రాన్ని నిర్మించారు. 1955లో ఆ మరాఠీ చిత్రానికి రెండవ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో రజత పథకం లభించింది. తెలుగులో ఇప్పటిదాకా ఫూలేపై ఒక చిత్రం కూడా రాలేదు. చిత్రాల మాట అలా ఉంచి, ఫూలే రచనలు కూడా వందేళ్ల దాటాకే తెలుగు పాఠకులకు అందుబాటు లోకి వచ్చాయి. మరాఠీ సినిమా 'మహాత్మా ఫూలే కు' నేటి 'ఫూలే' చిత్రానికి ఒక తేడా కన్పిస్తుంది. సినిమా పేరుతోనే ఆ తేడా స్ఫురిస్తుంది. మరాఠీ చిత్రంలో జోతిరావుది ప్రధానపాత్ర. నేటి 'ఫూలే' చిత్రంలో దంపతులిద్దరిదీ సమాన భాగస్వామ్యం. నిజానికి సావిత్రిబాయికి రవ్వంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. అనంత్ మహాదేవన్ స్త్రీ విద్య పట్ల ఫూలే దంపతుల దృఢనిశ్చయాన్ని, తెగువను చక్కగా చూపారు. జోతిరావు ఫూలే 1890లో మరణించారు. దానికి ముందే పక్షవాతం వల్ల ఆయన కుడికాలు, కుడిచేయి చచ్చుబడ్డాయి. ఆదశ నుండి తాను చనిపోయే దాక సావిత్రి బాయి సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టారు. 1887లో సావిత్రిబాయి చనిపోయారు. ఆమె కవయిత్రి కూడా. భర్త ఆశయాలను ఆమె పాటలుగా రాయడమే గాదు. కళాకారుల బృందాలను నియమించి మహారాష్ట్ర అంతటా పాడించారు. 19వ శతాబ్దంలో మహిళలు ఇంటి నుండి బయటికి అడుగుపెట్టడమే పాపంగా భావించే వారు ఆ రోజుల్లో సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా చూపిన ధైర్యం అసమానం. మహిళల అణిచివేత హిందువుల్లోనే కాదు ముస్లింల్లో కూడా ఉందని, మతపెద్దలు ఆచరణలో ఖురాన్ బోధనలను వక్రీకరిస్తున్నారని చూపెట్టడంలో దర్శకు డు మెలుకువ చూపాడు. ఫూలే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామి కాలేదన్న విమర్శకు కూడా దర్శకుడు తగిన విధంగా సమాధానం ఇచ్చాడు. విద్య విషయంలో సైతం బ్రిటిష్ పాలకుల చిత్తశుద్ధిపై ఫూలేకు పెద్ద నమ్మకం లేవు. వారు భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చారని సినిమాలో చాలాసార్లు ఫూలే



చేత చెప్పించారు. అయితే తన మొదటి పుస్తకం గులాంగిరి రాసేనాటికి సామ్రాజ్యవాదుల ఎత్తుగడల పట్ల ఆయనకు అంత స్పష్టమైన అవగాహన ఉన్నట్లు అనిపించదు. విద్యారంగంలో చేపట్టాల్సిన మార్పుల పై హంటర్ కమిషన్‌కు తాను సమర్పించిన నివేదికను బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోదు. ఆ సందర్భంగా ఫూలే బ్రిటిష్ పాలకులపై విమర్శలు కురిపిస్తాడు. వందేళ్లుగా నెలకొన్న బ్రిటిష్ దాస్యం కంటే ఎన్నో వందల ఏళ్ల ముందు నుండి నెలకొన్న శూద్రుల దాస్యంపై తాను పోరాడుతున్నాని ఫూలే చెప్తారు. ఫూలేను నాస్తికుడని చెప్పలేము. అదే మాట సావిత్రిబాయి చేత చెప్పిస్తాడు దర్శకుడు. "గులాంగిరి" ముగింపులో ఫూలే ఈ ప్రశ్నను తానే లేవనెత్తుతారు. సర్వశక్తిమంతుడు, దయామయుడైన భగవంతుడు ఎందుకు ఇంత అసమానతలతో కూడిన ప్రపంచాన్ని సృష్టించాడన్న ప్రశ్నకు, తాను ఇప్పుడు జవాబు చెప్పలేనంటూ ఫూలే పుస్తకం ముగించారు. అయితే దేవుడికి భక్తుడికి మధ్య బ్రాహ్మణుడు ఎందుకు? అన్న ప్రశ్న మాత్రం లేవనెత్తారు.

ఫూలే ఆంగ్లేయుల ఏజెంట్ అని, శూద్రులకు ఆంగ్లభాష నేర్పించి సంస్కృతానికి ప్రమాదం తెచ్చి పెడుతున్నారని బ్రాహ్మణులు వాపోతారు ఒక సన్నివేశంలో సావిత్రిబాయి ఎవరైనా డాక్టర్, ఇంజనీర్ కావాలంటే సంస్కృత భాషతో సాధ్యమౌతుందా అని ప్రశ్నిస్తుంది. జోతిబా సంస్కృత భాషను పరాయిభాషగా భావించాడు. సాధారణ జనం మాట్లాడుకునే భాషలోను అదే పద్ధతిలోనే రాయాలనీ చెప్పారు. తన పేరును రాసినప్పుడు 'జో' కు 'య' ఒత్తును తొలగించారు. సాధారణ ప్రజలు 'జో' కు 'య' ఒత్తు జోడించి పలుక లేరు. వారు జోతి అనే పిలుస్తారు. కనుక తన పేరు నుండి 'య' ఒత్తును తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇంగ్లీషులో సింపుల్ గా 'జెఓటిఐ' అని రాసుకున్నారు. అలా చూస్తే తెలుగులో వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆద్యుడు గిడుగు రామ్మూర్తి, కాగా మరాఠీలో ఆ పని ఆయనకంటే ముందే ఫూలే చేపట్టారు.పురోహితుడు లేకుండా జరిగే పెళ్లిపై బ్రాహ్మణులు భౌతిక దాడి చేస్తారు. కోర్టుకెక్కుతారు. హిందూ ధర్మ శాస్త్రాలకు భిన్నంగా జరిగే పెళ్లి పెళ్లే కాదని వాదిస్తారు. చివరికి అలాంటి పెళ్లిళ్ల వల్ల తమకు చేరాల్సిన డబ్బు చేరడం లేదని, సాంప్రదాయం ప్రకారం ఆ డబ్బునయినా ఇప్పించమని న్యాయస్థానాన్ని అడుగుతారు. ఫూలే జోక్యం చేసుకొని పిటీషన్‌దారు న్యాయవాదిని "మీరు రోజూ గడ్డం చేసుకుంటారు. గడ్డం మీరే చేసు కున్నారు సరే, ఆ డబ్బు సాంప్రదాయం ప్రకారం క్షురకులకు ఇస్తున్నారా?" అని ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్న విన్న న్యాయమూర్తి కేసు కొట్టేస్తాడు. బ్రాహ్మణుల తరపు వాదనలు అపహాస్యంగా ఉన్నాయని వ్యాఖ్యానిస్తారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చిన వారిని ఇప్పుడు దళితులని అంటున్నారు. ఫూలే తన రచనల్లో శూద్రులు, అతిశూద్రులు అన్నారు. సినిమాలో మాత్రం సావిత్రిబాయి సోదరులందరూ దళితులే అని అన్నట్లు చెప్పారు. దళితులు అన్న పదం షెడ్యూల్డ్ కులాల వారికి స్థిరపడక ముందు ఆధునిక భారతదేశంలో దళితులు అన్న పదంపై గందరగోళం ఉండేవి. అంబేద్కర్ అనుయాయులమని చెప్పుకునేవారు తరచూ ఒక గందరగోళాన్ని ప్రదర్శిస్తుంటారు. అంబేద్కర్‌ను దళితుల నాయకుడిగా, ఫూలేను వెనుకబడిన కులాల నాయకుడిగా చూపెడ్తారు. అది వాస్తవ విరుద్ధ భావన. ఫూలే సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, ఇతర వెనుకబడిన వర్గాలు వేర్వేరు అన్న భావన ఆయన రచనల్లో, ఉద్యమంలో కనిపించదు. సినిమాలోనూ ఆ జాగ్రత్త తీసుకున్నారు. 'గులాంగిరి'లో ఫూలే భారతీయులను రెండే తరగతులుగా ప్రతిపాదిస్తారు. ఒకటి బ్రాహ్మణులు కాగా, రెండవ వారు క్షత్రియులని అంటారు. ఆర్యులైన బ్రాహ్మణులు, బయటి నుండి వచ్చిన వారు. బ్రాహ్మణులు కాని వారంతా క్షత్రియులు దేశ మూలవాసులు అని విశ్లేషిస్తారు. శవాలను పూడ్చడం దక్కన్ సంస్కృతి. తగలబెట్టడం ఆర్యుల ఆచారమని చెప్పారు. ఈ సినిమా గురించి సాధారణ ప్రేక్షకుడికి చెప్తే నటీనటులు ఎవరు? హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? అని అడుగుతున్నారు. ఈ సినిమాలో గోవిందరావు ఫూలే పాత్రను మినహాయిస్తే పాపులర్ నటీనటులు ఎవరూ లేరు. వందల కోట్లు హీరోకు పారితోషకంగా చెల్లిస్తే ఇక సినిమాకు మిగిలేదేముంది మట్టి తప్ప. బడా కార్పొరేట్ కంపెనీలు ఈ రోజుల్లో సినిమాలు నిర్మిస్తున్నాయి, ప్రదర్శిస్తున్నాయి. ఆ సినిమాలకు ఆశించిన లాభాలు రాకపోయినా ప్రజలను నిద్రపుచ్చడంలో, మతపర భావోద్వేగాలు రెచ్చగొట్ట డంలో మాత్రం అలాంటి సినిమాలు చాపకింద నీరులాంటి పాత్ర పోషిస్తున్నాయి. కార్పొరేట్లకు అంతకంటే కావాల్సింది ఏముంది. సినిమా ముగింపులో భారతీయులు భావోద్వేగాలకు ఎంతగా లోనవుతారో జోతిబా చేత చెప్పించారు. ఈ దేశంలో కులం, మతం పేరుతో జనాన్ని రెచ్చగొట్టడం చాలా సులభం, అ పనే ఇప్పుడు జరుగుతుంది. భవిష్యత్‌లోనూ జరుగుతుంది అంటూ జోతిబా చెప్పినప్పుడు కూడా థియేటర్‌లో కాసిన్ని చప్పట్లయినా వినిపించడం శుభసూచకం, ఆశావాహం.

# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?

పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేమం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృధా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం. అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి. తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు. ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి. మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారు. పిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు. తాము చేసే వృత్తిని మరింత నాణ్యంగా చేయడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా ఇతర దేశాలతో పోటీ పడాలన్నా సైన్సు అవసరాన్ని గుర్తిస్తారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌ను ఆలంబనంగా చేసుకుని తన జీవిత ప్రయాణం సాగిస్తారు. నిజమైన దేశభక్తులుగా ఎదుగుతారు. పుస్తకాలు చదివే అలవాటున్న వ్యక్తులు ఒత్తిడి నుండి ఒంటరితనం నుండి బయటపడతారు. పుస్తకం స్నేహితుడి లాంటిది. ఒక తోడు. మనకు మంచీ చెడుల గురించి చెబుతుంది. గతించిన వారంతా పుస్తకాల ద్వారా మనతో మాట్లాడుతూనే ఉంటారు. మానవీయతతో మంచి మనుషులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి. పసితనం నుండి పుస్తకాలు చదవడం అలవాటు చేయాలి. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల కోసం వారి సొంత లైబ్రరీ ఏర్పాటు చేసుకొనేలా సహాయపడాలి. భారతీయ సమాజం శాస్త్రీయ సమాజంగా ఎదగాలి.

# ఇస్తాంబుల్ వేదికగా చర్చలకు సిద్ధం

మాస్కో/కీవ్ : అమెరికా అండదండలతో రష్యాతో కయ్యానికి కాలు దువ్విన ఉక్రెయిన్ ఎట్టకేలకు దిగొచ్చింది. రష్యా సైనిక ఆపరేషన్, ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో ఇరు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఇరు దేశాధినేతలు సయోధ్యకు సన్నద్ధమవుతున్నారు. చర్చలకు సిద్ధమని ప్రకటించారు. ఉక్రెయిన్‌ను కట్టడి చేసేందుకు మూడేళ్లుగా తాము సాగిస్తున్న సైనిక పోరాటానికి ముగింపు పలకడానికి కీవ్‌తో ప్రత్యక్ష చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షులు పుతిన్ ప్రకటించారు. ఇప్పటికే తాము మానవతా దృక్పథంతో ఉక్రెయిన్‌కు చెందిన ఇంధన వనరులపై దాడులను ఆపేశామని, ఈస్టర్ కాల్పుల విరమణ, 'విక్టరీ డే' కాల్పుల విరమణ వంటివి ప్రకటించామని పుతిన్ తెలిపారు. అయినప్పటికీ ఆ సమయాల్లో ఉక్రెయిన్ ఈ ఒప్పందాలను ఉల్లంఘించి.. 524 వైమానిక డ్రోన్‌లు, 45 సముద్ర డ్రోన్‌లు, అనేక పాశ్చాత్య క్షిపణులతో రష్యాపై దాడి చేసిందని చెప్పారు. తమ సైన్యం కీవ్ దాడులను తిప్పి కొట్టిందని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందం జరగాలంటే ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఆలోచనలను విరమించుకోవాలని, తాము ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాల నుంచి వారి బలగాలను ఉపసంహరించుకోవాలని పుతిన్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2022లో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలైన కొత్తలో ఇరు దేశాలు సంధి కోసం ముసాయిదా ఒప్పందాన్ని చేసుకున్నాయి. నాటి ఒప్పందం గురించి పుతిన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. అప్పట్లో సంధి చర్చలు విరమించుకుంది తాము కాదని..ఉక్రెయిన్ వాటి నుంచి వైదొలిగిందన్నారు. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణకు ప్రయత్నాలు చేసినందుకుగాను అమెరికా, భారత్ చైనా, బ్రెజిల్, ఇతర మధ్యప్రాచ్య, ఆఫ్రికన్ దేశాలకు ఆయన కతజ్ఞతలు తెలియజేశారు. కాగా ప్రత్యక్ష చర్చలు ఇరు దేశాల్లో శాశ్వత శాంతి నెలకొల్పేలా ఉండాలన్నారు. ఈ నెల 15న ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల చర్చలకు పుతిన్ ప్రతిపాదించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలుశిక్ష పలువురికికి జరిమాన



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గౌరవ వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ ఐపీఎస్, టీ. సత్యనారాయణ ఏసీపి పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన(68) మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా శ్రీరాముల శ్రీనివాస్ (36) గట్టయ్య వరంగల్ కు (2) రోజుల జైలు శిక్ష వేయగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగతా (67) మంది వ్యక్తులకు 81,500/-రూపాయల జరిమానా విధించారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే.రామకృష్ణ తెలిపారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన నూతన ఏసీపీలు





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి కాజీపేట, నర్సంపేట డివిజన్ల నూతన ఏసీపీ లుగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. నీతి, నిజాయితీలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవాలందిస్తూ, పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన సిపిలకు సూచించారు.

## కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగ పార్య ప్రణాళిక అధ్యక్షురాలుగా ఆచార్య పి. వరలక్ష్మి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగ పార్య ప్రణాళిక అధ్యక్షురాలుగా ఆచార్య పి. వరలక్ష్మిని రెండు సంవత్సరాల కాలంకు నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, ప్రస్తుత పార్య ప్రణాళిక అద్యక్షులు ఆచార్య రాజేందర్ కట్ల నుంచి భాద్యతలు స్వీకరిస్తారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వరలక్ష్మి ని అబినందించారు.



# అకాడమీ ఫర్ సైన్సు, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ హానరరీ ఫెలోషిప్ అందుకున్న సందర్భంగా అబినందిస్తున్న వైస్ ఛాన్సలర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య పి.మల్లారెడ్డిని అకాడమీ ఫర్ సైన్సు, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ హానరరీ ఫెలోషిప్ ప్రధానం చేయటం జరిగింది. హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీలో మే 11వ తేది ఆదివారం సాయంత్రం తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిదిగా పాల్గొన్న సమావేశంలో మూడు పద్మ అవార్డుల గ్రహిత డాక్టర్ దువ్వురు నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా హానరరీ ఫెలోషిప్ అందుకున్నారు. భారత దేశం ఫోఖ్రాన్ అణుపరీక్షా విజయనికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే 11వ తేదిన అకాడమీ ఫర్ సైన్సు, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్, హానరరీ ఫెలోషిప్ ప్రధానం చేయటం జరుగుతుంది. శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతిలో అత్యుత్తమమైన, నిరంతర కృషికి గుర్తింపుగా అకాడమీ ఫర్ సైన్సు, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ గౌరవ ఫెలోషిప్ ప్రధానం చేయటం జరుగుతుంది. ఈ సంవత్సరానికి గాను ఆచార్య మల్లారెడ్డి అందుకున్నారు. ఆచార్య మల్లారెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గా, పరిక్షల నియంత్రణ అధికారి గా, సైన్సు విభాగాల డీన్ గా, పాలక మండలి సభ్యులుగా, వ్యాయమ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల (కో ఎద్యుకేషన్) ప్రిన్సిపాల్ గా, గణిత శాస్త్ర విభాగ అధిపతిగా, పార్య ప్రణాళిక అధ్యక్షులుగా పని చేసారు. ప్రస్తుతం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ గా ఉన్నారు, జాతీయ స్థాయి అర్హత పరిక్ష సి.ఎస్.ఆర్.ఐ. జే. ఆర్.ఎఫ్.నెట్ అర్హులైన ఆచార్య రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 1998వ సంవత్సరంలో గణిత శాస్త్రంలో డాక్తోరాటే సాదించారు, తన పరిశోధన నిమిత్తం అమెరిక సంయుక్త రాష్ట్రాలు సందర్శించారు. 2000 %-% 2002 వ సంవత్సరంలో అమెరికన్ సాఫ్ట్ వేర్ కంపెనీలో పని చేసారు, 2002 %-% 2007వ సంవత్సరంలో డాక్టర్ డి.ఎస్. కొఠారి స్కీం అండ్ విమెన్ సైంటిస్ట్ స్కీం నిమిత్తం తైవాన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ చేసారు, 2007వ సంవత్సరంలో కాకతీయ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగం లో అసోసియేట్ ప్రొఫెసర్ గా ప్రవేశించారు, అయన పర్యవేక్షణలో 18 మంది డాక్తోరాటే పొందారు. 110 పేపర్ లు పబ్లిష్ చేసారు, 3 మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ లు పూర్తీ చేసారు. 2016వ సంవత్సరంలో తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ ఫెలోగా ఎంపిక అయినారు, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2021వ సంవత్సరం లో బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు, పరిశోధన ల నిమిత్తం బెంగళూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు సందర్శించారు. ఆచార్య మల్లారెడ్డి ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య మల్లారెడ్డి ని అబినందించారు.



# బుద్ధ పూర్ణిమ వేడుకలు హాజరైన ఫార్మసి డీన్ ఆచార్య గాదే సమ్మయ్య కాకతీయ యూనివర్సిటీ

### బుద్ధుని జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఫార్మసీ ఆచార్య గాదే సమ్మయ్య కాకతీయ యూనివర్సిటీ



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎస్ఆర్ఆర్ ఫార్మసీ కళాశాల వల్భాపూర్ ఎల్కతుర్తి మండలం హనుమకొండ జిల్లాలో బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆచార్య సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ కాకతీయ యూనివర్సిటీ పాల్గొని బుద్ధిని చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించి, విద్యార్థిని విద్యార్థులను, బోధన,బోధనేతర సిబ్బందిని ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడారు. గౌతమ బుద్ధుడు విశ్వ మానవాళికి ప్రేమతత్వమును, సహనము, అహింస, శాంతిని పంచిన బుద్ధుని బోధనలు సదా ఆచరణీయము అని తెలిపారు. అదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క విద్యా విధానాన్ని అలవర్చుకొని మరియు బుద్ధుని ప్రవచనాలను ఆచరించాలని తెలిపారు. అంతేకాకుండా ఇతరులకు సాధ్యమైనంత వరకు సాయం చేయండి అలా కాకపోతే కనీసం వారికి హాని చేయకుండా ఉండండి. జీవకోటికి ప్రేమతత్వాన్ని బోధించిన బుద్ధుని జన్మదినంను ఎస్ఆర్ఆర్ ఫార్మసీ కళాశాలలో జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆచార్య సమ్మయ్య తెలిపారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు పాటించవలసినది ఏమనగా కోరికలకు దూరంగా ఉండాలని, ఆ కోరిక ద్వారా కలిగే కోరికలే దుఃఖమునకు కారణం అవుతాయని, వృద్ధాప్యము మరియు చావు తధ్యం, సత్యం అలాంటప్పుడు స్వార్ధపూరిత జీవన విధానానికి స్వస్తి చెప్పి, సత్య అన్వేషణ, సత్యమార్గంలో నడవాలని, నిన్ను వలె ఇతరులను కూడా ప్రేమించమని సత్యము, ధర్మము, న్యాయమునకు, కట్టుబడి ఉండాలని, ప్రతిదీ అన్వేషించి మరియు దానిపై సొంత రీసెర్చ్ చేసి ఏది సత్యమో ఏది అసత్యము, ఏది ధర్మము, ఏది అధర్మము అనేది గ్రహించి, ఇతరులు చెప్పింది నమ్మకుండా, సొంత ఆలోచనను, సొంత బుద్ధిని ఉపయోగించి అన్ని మతాలకు మరియు అన్ని కులాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, మనిషిని, మనిషి వలె ప్రేమించుమని, సత్యమార్గంలో అందరూ విద్యార్థిని విద్యార్థులు నడవాలని, ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అందరూ విద్యార్థిని విద్యార్థులు గౌతమ బుద్ధుని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ చదవాలని వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడిచి సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడాలని తెలుపుతూ అందరికీ బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో ఎస్ ఆర్ ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆగయ్య గౌడు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, హెచ్వోడి పరమేశ్వర్ మరియు ఇతర బోధన, బోధన నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం

### ప్రజల నుంచి స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ప్రజలు అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులను అందించేందుకు వచ్చిన ప్రజలు కలెక్టర్ కు విన్నవించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 95 వినతులను ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్లు వైవి గణేష్, మేన శ్రీను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కేంద్ర గ్రంధాలయంలో బుద్ధ జయంతి వేడుక

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బుద్ధ పూర్ణిమ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ గ్రంధాలయ ప్రాంగణంలోని గౌతమ బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, గౌతమ బుద్ధుని కి సంబందించిన పుస్తకాల ప్రదర్శన చేసారు, ఈ సందర్భంగా వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు బోధనలు నేటి తరం అవసరం అన్నారు, విద్యార్థులు ఆయన బోధనలు పాటించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్. భారవి శర్మ, డాక్టర్ సోమయ్య తో పాటు లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్, లైబ్రరీ ఇంచార్జ్ ప్రభాకర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ నెల 14న గ్రేటర్ వరంగల్‌కు విదేశీ సుందరీమణుల రాక






**వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న సుందరీమణులు**

**వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు**

**వేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షో బోట్, వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సూచనలు చేసిన కలెక్టర్లు, పోలీస్ కమిషనర్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన(బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హెూటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హెూటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయలో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంభందిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యూత్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025కు ఎంపికైన శ్రీజా జాదవ్, గుజ్జర వికాస్ తేజ





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ, బయో టెక్నాలజీ విభాగ ఇద్దరు జాతీయ సేవా పథకం వాలంటీర్ లు శ్రీజా జాదవ్, గుజ్జర వికాస్ తేజ మే 15, 16వ తేదిలలో కర్ణాటకలోని, మంగళూర్ లోని ఎన్నిపోయా డీమ్డ్ యూనివర్సిటీలో జరుగు ఐకాన్ యూత్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ %-% 2025 కు ఎంపిక అయినట్టు, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బయోటెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ టి. శాస్త్రి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి. రాధిక, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

## ఎండలతో జాగ్రత్త.. రాష్ట్రంలో వడదెబ్బతో నలుగురు మృతి

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన బడుగుల పిచ్చయ్య (63) అనే వ్యక్తి కూలి పనికి వెళ్లి ఎండ తీవ్రత తట్టుకోలేక వడదెబ్బతో మృతి. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం పొలంపల్లి నాగయ్య గుంపునకు చెందిన పొడుగు శేషగిరి (35) అనే వ్యక్తి వాడెదబ్బతో అస్వస్థతకు గురై మృతి. కొమరంభీం జిల్లా పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన మానేపల్లి గొంతయ్య (19) అనే రైతు పొలంలో పనులు చేస్తుండగా వడదెబ్బతో మృతి. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పోతంపల్లి గ్రామానికి చెందిన దుర్గం బాలయ్య (49) అనే వ్యక్తి కూలి పనులకు వెళ్లి వడదెబ్బ తగలడంతో మృతి.

## రాజులకొత్తపల్లి చెరువు కట్ట మరమ్మతులపై ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు జోక్యం




మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్

నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన పలు సంఘాల నాయకులు ఇటీవల ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావుని కలిసి, గ్రామంలోని చెరువు కట్ట గత వానాకాలంలో ఐదు నుంచి ఆరు చోట్ల తెగిపోయిందని, ఇప్పటివరకు మరమ్మతులు ప్రారంభించలేదని తెలియజేశారు. త్వరలో వానాకాలం ప్రారంభం కానుండటంతో, ఈ చెరువు ఆధారంగా సాగు జరిగే వందల ఎకరాల భూములకు ప్రమాదం ఏర్పడే అవకాశముందని, రైతులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన గ్రామ పెద్దల మరియు సంఘాల నాయకుల అభ్యర్థనను తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్సీ రవీందర్ రావు, సంబంధిత ఇరిగేషన్ శాఖ జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించి, పనులు త్వరగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# బంధన్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ వ్యక్తి మృతి







**బిఎఎంఎస్, ఫామ్ డి వారి ట్రీట్మెంట్ చేయడంతో పేషంట్ మృతి చెందారని బంధువుల ఆరోపణలు**

**ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు, మృతుని బంధువులు, మీడియా ప్రతినిధులు లోపల ఉండగానే బయట తాళం వేసిన ఆసుపత్రి యాజమాన్యం**

**ఆసుపత్రిపై కఠిన చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలనీ బాధిత బంధువుల డిమాండ్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా నడిబొడ్డున బస్టాండ్ రోడ్ లో గల బంధన్ హాస్పిటల్ లో వరంగల్ కు చెందిన పెండం మహేందర్ రావు అని పేషెంట్ కడుపునొప్పి కారణంగా హాస్పిటల్ కి వస్తే వైద్యులు కాకుండా హాస్పటల్ సిబ్బంది వైద్యం చేయగా మహేందర్ రావు మృతి చెందాడని ఆస్పత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న హన్మకొండ పోలీస్ లు ఘటనకు సంబంధించి వివరాలను సేకరిస్తున్నారు. అనుభవం లేని వైద్యులు సరిగ్గా వైద్యం చేయలేక పోవడం వల్లనే చనిపోయాడని బంధువులు ఆరోపించారు. త్యక్షణమే ఆసుపత్రి యాజమాన్యం పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని మృతుని బంధువులు డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

## ఉద్యోగ సంఘాల జేఏసీ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య అధికారుల కమిటీతో చర్చలు

హైదరాబాద్ జై భీమ్ న్యూస్





తెలంగాణ ఉద్యోగ సంఘాల చైర్మన్ లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రీ మెన్ ఆఫీసర్స్ కమిటీ ముందు హాజరై ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానం(సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ (ఒపీఎస్) పునరిద్ధంచాలని, పొరుగు సేవల ఉద్యోగుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 317 జిఓ ద్వారా మరి కొన్ని రకాల బదిలీలకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వ ఖజానా పై తక్షణ భారం పడని 24 అంశాలను తొలుత పరిష్కరించి, ఆ తర్వాత మిగిలిన 14 పైగా ఆర్థిక భారం పడే అంశాలను దశల వారీగా పరిష్కరించాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. వీటితో పాటు జేఏసీ భాగస్వామ్య సంఘాల ఉద్యోగుల ప్రత్యేక సమస్యల పట్ల ఆయా ప్రతినిధులు నివేదించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కమిటీ ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం కొరకు కృషి చేయగలమని హామీ ఇచ్చారు.

## బుద్ధుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

బుద్ధ పౌర్ణమి సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న గౌతమ బుద్ధుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు ప్రస్తుతం ఉన్నటువంటి సమాజానికి చాలా అవసరమని, గౌతమ బుద్ధుడు ప్రపంచానికి ప్రేమ సహనం అహింస శాంతిని పంచి బోధనలు చేశారని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా?

ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు. సెకండ్ హ్యాండ్ కారు కొనడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చాలా పొదుపుగా, సౌకర్యవంతంగా ఉంటుంది. అయితే, ఉపయోగించిన కారును కొనుగోలు చేసేటప్పుడు ప్రజల మనస్సులలో అనేక భయాలు ఉంటాయి. ఉదాహరణకు భారీ మొత్తాన్ని చెల్లించాల్సి రావడం లేదా చట్టపరమైన చర్యల భయం వంటివి. సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ఆ 5 విషయాల గురించి తెలుసుకుందాం. మీరు సెకండ్ హ్యాండ్ కారు కొన్నప్పుడల్లా తొందరపడి ఏ కాగితాన్ని విస్మరించకండి. కారు గుర్తించి అన్ని వివరాలు తెలుసుకోండి. కారు ఎప్పుడూ ఎటువంటి చట్టపరమైన సమస్యలలో చిక్కుకోలేదని నిర్ధారించుకోండి. బీమాను మీ పేరుకు బదిలీ చేయించుకోండి. కారుకు ఎటువంటి చెల్లింపులు లేవని నిర్ధారించుకోండి. చాలా సార్లు టెస్ట్ డ్రైవ్ సమయంలో కారు మంచి స్థితిలో ఉన్నప్పటికీ తరువాత సరిగ్గా నడపలేరు. అటువంటి పరిస్థితిలో కారు నిపుణుడిని సంప్రదించి ఇంజిన్, బ్రేక్‌లు, పెట్రోల్ ట్యాంక్, టైర్లను తనిఖీ చేయండి. ప్రజలు తమ కారును అమ్మడానికి తరచుగా ఓడోమీటర్‌ను ట్యాంపర్ చేస్తారు. కొంత సమయం తర్వాత కారు మంచి మైలేజీని ఇవ్వడం



లేదని మీరు గ్రహిస్తారు. విక్రేతలు తరచుగా ఇలాంఇవి దాచి పెడతారు. అందుకే సర్వీస్ సెంటర్‌లో మైలేజీని తనిఖీ చేసుకోండి. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఆన్‌లైన్ మార్కెట్‌లో కూడా మంచి డీల్స్ కోసం చూడండి. తరచుగా ఉత్సాహంలో ప్రజలు ఎక్కువ డబ్బు చెల్లించి తరువాత పశ్చాత్తాపపడతారు. అందుకే ఆన్‌లైన్ మార్కెట్‌ను కూడా తనిఖీ చేయాలి. ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు. నమ్మదగిన ప్రదేశం నుండి మాత్రమే కారు కొనండి.

## ఎస్‌బీఐకి రిజర్వ్ బ్యాంక్ భారీ జరిమానా..?



రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. నిబంధనలను పాటించనందుకు బ్యాంకులు మరియు చీదీఖీజ లపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు జరిమానాలు విధిస్తూనే ఉంది. కొన్ని రోజుల క్రితం ఆర్‌బిఐ ఇండియన్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. ఈ విషయానికి సంబంధించిన వార్తలు ఏమిటంటే ఈసారి నిబంధనలను పాటించనందుకు రిజర్వ్ బ్యాంక్ దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. కొన్ని లోపాల కారణంగా బ్యాంకులపై ఈ చర్య తీసుకుంది. ఈసారి ూదీ× పై =దీ× రూ. 1,72,80,000 జరిమానా విధించింది. దీనికి ముందే ూదీ× కి సెంట్రల్ బ్యాంక్ జరిమానా విధించింది. ఈసారి కూడా కొన్ని నియమాలను పాటించనందుకు ూదీ× కి ఈ జరిమానా విధించింది ఆర్బీఐ. వీటిలో 'రుణాలు, అడ్వాన్సులు-చట్టబద్ధమైన, ఇతర పరిమితులు', 'కస్టమర్ రక్షణ- అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయడం' 'బ్యాంకుల ద్వారా కరెంట్ ఖాతాలను తెరవడం వంటివి ఉన్నాయి. బ్యాంకు కస్టమర్లతో చేసుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రశ్నించనందుకు జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దీనితో పాటు జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌పై ఆర్‌బిఐ రూ. 1 కోటి జరిమానా కూడా విధించింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 నిబంధనలను పాటించనందుకు ఈ జరిమానా విధించింది. నిబంధనలను పాటించనందున కూడా ఈ చర్య తీసుకున్నట్లు ఆర్‌బిఐ స్పష్టం చేసింది.రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ఇటువంటి జరిమానా చర్యలు తీసుకుంటుంది. ఈ రకమైన చర్య బ్యాంకు కస్టమర్లపై ఎటువంటి ప్రభావం చూపదు. బ్యాంకింగ్ కార్యకలాపాలు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు మునుపటిలాగానే కొనసాగుతాయి.

## బిల్‌గేట్స్ రూ.9 లక్షల కోట్లు దానం



మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్‌గేట్స్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తన సంపదలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్‌కు దానం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఆ సంపదతో గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టనున్నారు. 2045 నాటికి ఆ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి గేట్స్ ఫౌండేషన్‌ను పూర్తిగా మూసెయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం.. బిల్‌గేట్స్ సంపదలో 99 శాతం అంటే 107 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీ ప్రకారం రూ. 9 లక్షల కోట్లు. అలాగే దాతల నుంచి విరాళాలు కూడా సేకరించి రాబోయే 20 ఏళ్లలో మరో 200 బిలియన్ డాలర్లు (రూ. 16 లక్షల కోట్ల రూపాయలకు పైగా)ను కూడా ఖర్చుపెట్టబోతున్నారు. ఈ డబ్బును పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్‌కు ప్రపంచ కుభేరుడు అయిన వారెన్ బఫెట్ కూడా భారీగా విరాళాలు అందజేస్తుంటారు.

## టెక్ వ్యూ గరిష్ఠ స్థాయిల్లో మరో పరీక్ష

నిఫ్టీ గత వారం 24,500 వద్ద విఫలం కావడమే కాకుండా 500 పాయింట్ల మేరకు ఇంట్రా వీక్ కరెక్షన్‌తో 24,000 సమీపంలో ముగిసింది. వారం కనిష్ఠ స్థాయిల్లో ముగిసినా కీలక మద్దతు స్థాయి 24,000 కన్నా పైన క్లోజ్ కావడం కొంత ఊరట. నెలవారీ చార్టుల్లో కూడా ఏప్రిల్‌లో ఎగువకు బలమైన రివర్సల్ బార్ ఏర్పడింది. స్వల్పకాలిక పాజిటివ్ ట్రెండ్ ఉండవచ్చుననేందుకు ఇది నిదర్శనం. ప్రస్తుత ధోరణులను బట్టి చూసినట్టయితే ఈ వారంలో ఎగువకు గ్యాప్‌తో ప్రారంభమయ్యే ఆస్కారం ఉంది. అందువల్ల ప్రధాన గరిష్ఠ స్థాయి 24,500 వద్ద మరోసారి పరీక్ష ఎదుర్కొనవచ్చు. ట్రెండ్‌లో సానుకూలత కోసం నిఫ్టీ మైనర్ నిరోధం 24,300 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 24,500. గత కొద్ది రోజుల్లో ఏర్పడిన ప్రధాన గరిష్ఠ స్థాయి కావడం వల్ల ఇక్కడ కన్సాలిడేట్ కావచ్చు. ఆ పైన మాత్రమే స్వల్పకాలిక పాజిటివ్ సంకేతం వెలువడుతుంది. 24,500 వద్ద విఫలమైతే మరింత బలహీనత ఉండవచ్చన్న హెచ్చరికతో కూడిన సంకేతం వెలువడుతుంది. ప్రధాన మద్దతు స్థాయిలు 24,250, 24,000. ఇక్కడ కూడా విఫలమైతే బలహీనత ఏర్పడక తప్పదు. అయితే ఈ మద్దతు స్థాయి కొంత దూరంగా ఉన్నందు వల్ల తక్షణ ముప్పు ఉండదు. ఈ సూచీ కీలక స్థాయి 54,000 వద్ద విఫలం కావడం గరిష్ఠ స్థాయిల్లో మరింత కన్సాలిడేషన్ అవసరం అనేందుకు సంకేతం. ఇప్పుడు తదుపరి నిరోధం 54,400 వద్ద పరీక్ష ఎదుర్కొనవచ్చు. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఇక్కడనిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 55,000. ప్రస్తుత స్థాయి 54,000 వద్ద విఫలమైతే బలహీనతగా భావించి అప్రమత్తం కావాలి. మార్కెట్ ప్రస్తుతం 20, 200 డిఎంఏల వద్ద పరీక్ష ఎదుర్కొంటోంది. సానుకూలత కోసం ఈ సూచీల వద్ద నిలదొక్కుకోవాలి. అలాగే 24,500 వద్ద "అడ్డంగా ఏర్పడిన రెసిస్టెన్స్ ట్రెండ్‌లైన్" కన్నా పైన నిలదొక్కుకున్నప్పుడే మరింత సానుకూల ధోరణి ఏర్పడుతుంది.



## యెస్ బ్యాంక్‌లో జపాన్ కంపెనీకి 20 శాతం

ప్రయివేటు రంగంలోని యెస్ బ్యాంక్‌లో 20 శాతం వాటాను స్వాధీనం చేసుకోవడానికి జపాన్‌కు చెందిన మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్ఎంబిసి) ముందుకు వచ్చింది. యెస్ బ్యాంక్‌లోని తమ ఈ వాటాను ఎస్ఎంబిసికి విక్రయిస్తున్నామని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)తో పాటు మరో 7 బ్యాంకులు తెలిపాయి. ఈ విక్రయం అనంతరం యెస్ బ్యాంక్‌లో ఎస్ఎంబిసి అతిపెద్ద వాటాదారుగా నిలువనుంది. ఈ ఒప్పంద విలువ రూ. 13,483 కోట్లుగా ఉంది. దేశీయ బ్యాంకింగ్ రంగంలో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద విదేశీ పెట్టుబడి లావాదేవీ కావడం విశేషం. ఇందులో ఎస్‌బిఐకి చెందిన 13.19 శాతం వాటాను రూ. 8,889 కోట్లకు విక్రయిస్తోంది. మిగిలిన 6.81 శాతం వాటాను యాక్సిస్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్‌లు రూ. 4,594 కోట్లకు అమ్మనున్నాయి. ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న యెస్ బ్యాంక్‌ను ఆదుకోవడానికి 2020 మార్చిలో ఎస్‌బిఐ సహా 8 బ్యాంక్‌లు వాటాలను కొనుగోలు చేశాయి. ఇందులో ఏకంగా ఎస్‌బిఐ రూ. 6,050 కోట్లతో 49 శాతం వాటాను స్వాధీనం చేసుకుంది. యెస్ బ్యాంక్‌లో 13.19 శాతం వాటాకు సమానమైన 413.44 కోట్ల షేర్లను రూ. 8,888.97 కోట్లకు విక్రయించేందుకు ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆఫ్ ద సెంట్రల్ బోర్డు ఆమోదం తెలిపిందని ఎస్‌బిఐ వెల్లడించింది. ఈ లావాదేవీ అనంతరం ఎస్‌బిఐ వాటా 10.81 శాతానికి తగ్గనుంది.


## వాట్సాప్‌లోనూ ఎల్‌ఐసి ప్రీమియం చెల్లింపులు

దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) ఆన్‌లైన్ సేవలను మరింత విస్తరించింది. తాజాగా ప్రీమియం చెల్లింపులు మరింత సులభతరం చేయడానికి వీలుగా వాట్సాప్ బోట్ సేవలను ఆవిష్కరించింది. దీంతో పాలసీదారులు మరింత సౌకర్యంగా చెల్లింపులు జరిపేందుకు వీలుంటుందని ఎల్‌ఐసి పేర్కొంది. పోర్టల్‌లో రిజిస్టర్ కస్టమర్ నుంచి వాట్సప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ పాలసీదారుడికి సంబంధించి మొత్తం వివరాలు వెంటనే రానున్నాయని ఎల్‌ఐసి సిఇఒ, ఎండి సిద్దార్థ మోహంతి తెలిపారు. ఇలా వచ్చిన వివరాల ఆధారంగా యుపిఐ, నెట్ బ్యాంకింగ్, కార్డు ద్వారా ప్రీమియం చెల్లింపులు జరుపుకోవచ్చునన్నారు. దీంతో తమ బీమా ప్రీమియం చెల్లింపులు జరిపేందుకు మరో ప్రత్యామ్నాయం లభించినట్లయ్యిందని పేర్కొన్నారు.



# ఇలా కూడా ఆడతారా?

న్యూజిలాండ్-ఏ, బంగ్లాదేశ్-ఏ మ్యాచ్‌లో వికెట్ కీపర్ ఫస్ట్ స్లిప్‌లో ఉండగా, ఆయన హెల్మెట్ వికెట్ల వెనుక ఉంది. బ్యాటర్ బంతిని మిస్ చేయడంతో అది హెల్మెట్‌కు తగిలింది. అంపైర్ న్యూజిలాండ్‌కు 5 రన్లు ఇచ్చారు. ఈ విచిత్ర ఘటన క్రికెట్ ప్రేక్షకులను నవ్వించింది, ఆశ్చర్యానికి గురిచేసింది. బంగ్లాదేశ్ వికెట్ కీపర్ నిర్లక్ష్యం అందరినీ ఆశ్చర్యపరిచింది. క్రికెట్‌లో ఎన్నో ఫన్నీ థింగ్స్ జరుగుతూ ఉంటాయి. కొన్ని నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగే క్రికెట్.. కొన్ని సార్లు ఆటగాళ్లు చేసే తప్పిదాలకు కడుపుబ్బా నవ్విస్తుంది కూడా. తాజా అలాంటి నవ్వు తెప్పించే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. నవ్వుతో పాటు కొంతమంది క్రికెట్ అభిమానులు షాక్ కూడా అవుతారు. అసలింతకీ ఏం జరిగిందంటే.. సిల్హెట్‌లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా శనివారం న్యూజిలాండ్-ఏ, బంగ్లాదేశ్-ఏ జట్ల మధ్య వన్డే మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు ఊహించని పని చేసింది. వికెట్ కీపర్ ప్లేస్‌లో హెల్మెట్ ఉంచి, ఫస్ట్ స్లిప్ ప్లేస్‌లో వికెట్ కీపర్ నిల్చున్నాడు. బౌలర్ వేసిన బాల్‌ను బ్యాటర్ మిస్ చేయడంతో బాల్ వెళ్లి వికెట్ల వెనుక ఉన్న హెల్మెట్‌కు తాకింది. దీంతో అంతా షాక్ అయ్యారు. వామ్మో.. బంగ్లాదేశ్ హెల్మెట్‌తో కూడా ఫీల్డింగ్ చేయిస్తుంది కదా.. అని ఆశ్చపోయారు. ఆ తర్వాత అంపైర్ వారికి ఊహించని షాక్ ఇచ్చాడు. బంగ్లాదేశ్ బౌలర్ ఇబాదత్ హుస్సేన్ వేసిన ఇన్నింగ్స్ 5వ ఓవర్‌లో 5వ బంతిని బ్యాటర్ మిస్ చేశాడు. నిజానికి అది వికెట్ కీపర్ చేతుల్లో పడాలి కానీ, అసలు అక్కడ వికెట్ కీపర్ లేడు. ఫస్ట్ స్లిప్ ప్లేస్‌లో నిల్చున్నాడు. పోని బాల్ పక్కనుంచి వెళ్తుంటే కనీసం దాన్ని కూడా పట్టుకోలేదు. అలాగే చూస్తూ నిల్చున్నాడు. బాల్ వెళ్లి అతను అక్కడ కింద పెట్టిన తన హెల్మెట్‌కు తగిలింది. దీంతో అంపైర్ పెనాల్టీ కింద న్యూజిలాండ్‌కు 5 రన్స్ ఇచ్చాడు. అసలు వికెట్ కీపర్ తన ప్లేస్‌లో కాకుండా ఫస్ట్ స్లిప్‌లో ఉండే ప్లేస్‌లో ఎందుకు నిల్చున్నాడో ఎవ్వరికీ అర్థం కాలేదు. క్రికెట్ పుట్టినప్పటి నుంచి ఇలాంటి సీన్ ఎవరూ చూసి ఉండరు.



## అదరగొట్టిన అమ్మాయిలు

దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్ మధ్య జరిగిన మహిళల ముక్కోణపు వన్డే సిరీస్‌లో విజేతగా టీమిండియా నిలిచింది. సిరీస్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీలంకపై భారత్ 97 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 343 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక 48.2 ఓవర్లలో 245 పరుగులకే ఆలౌటైంది. లంక బ్యాటర్లలో చమరి ఆటపట్టు (51) అర్ధశతకం సాధించింది. నీలాక్షి(48), విష్మి(36) రాణించారు. మిగతా బ్యాటర్లు తక్కువ స్కోర్‌కే ఔటయ్యారు. భారత బౌలర్లలో స్నేహ రాణా 4, అమన్‌జ్యోత్ 3 వికెట్లు తీశారు. శ్రీచరణి ఒక వికెట్ పడగొట్టింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా బ్యాటర్లలందరూ రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన (116.. 101 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతకంతో ఆకట్టుకుంది. హర్లీన్ డియోల్ (47.. 56 బంతుల్లో), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (41.. 30 బంతుల్లో), జేమీమా రోడ్రిగ్స్ (44.. 29 బంతుల్లో), ప్రతీకా రావల్ (30) రాణించారు. అమన్‌జ్యోత్ కౌర్ (18), రిచా ఘోష్ (8), దీప్తి శర్మ (20..) పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో దేవ్మీ విహంగా 2, సుగందికా కుమారి 2, మదార 2, ఇనోకా రణవీర ఒక వికెట్ పడగొట్టారు. తొలుత మంధాన, ప్రతీకా టీమిండియాకు శుభారంభం అందించారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించింది. నిలకడగా ఆడుతున్న ప్రతీకాను ఇనోకా రణవీర వెనక్కి పంపింది. అనంతరం హర్లీన్ డియోల్‌తో జతకట్టిన మంధాన. 55 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకుంది. నిలకడగా బౌండరీలు బాది సెంచరీకి చేరువైన మంధాన.. చమీర ఆటపట్టు వేసిన 31 ఓవర్‌లో వరుసగా నాలుగు ఫోర్లు రాబట్టింది. ఈ క్రమంలోనే వన్డేల్లో 11వ సెంచరీ (92 బంతుల్లో) పూర్తి చేసుకుంది. జోరుమీదున్న స్మృతిని దేవ్మీ విహంగా పెవిలియన్‌కు పంపింది. కాసేపటికే హర్లీన్ కూడా ఔటైంది. దేవ్మీ బౌలింగ్‌లో ఆమెకే రిటర్న్ క్యాచ్ ఇచ్చింది. దూకుడుగా ఆడిన హర్మన్‌ప్రీత్.. సుగందికా కుమారి బౌలింగ్‌లో మదారకు చిక్కింది. తర్వాత వచ్చిన రిచా ఘోష్‌ను మందార వెనక్కి పంపింది. అర్ధ శతకానికి చేరువైన జెమీమా సుగందికా బౌలింగ్‌లో ఔటైంది. చివరి నాలుగు ఓవర్లలో భారత్ ఒక వికెట్ నష్టపోయి 37 పరుగులు రాబట్టింది..





## సైలెంట్‌గా చరిత్ర సృష్టించిన బెన్ స్టోక్స్ బ్రదర్!

2025 కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో బెన్ ఫోక్స్ అరుదైన వికెట్ కీపింగ్ ఘనత సాధించాడు. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 160 ఓవర్ల పాటు బై ఇవ్వకుండా కీపింగ్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇది 2007 తర్వాత ఇంగ్లాండ్‌లో ఇంతటి కీపింగ్ ఫీట్ కావడం విశేషం. ఈ ప్రదర్శనతో ఫోక్స్ మళ్లీ ఇంగ్లాండ్ జట్టులో చోటు సంపాదించే అవకాశాలు మెరుగయ్యాయి. 2025 కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా సర్రేతో జరిగిన మ్యాచ్‌లో వార్విక్‌షైర్ తన అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో 665-5 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడిని పెంచింది. అయితే ఈ పరుగుల అల్లరిలో నిశ్శబ్దంగా అందరి దృష్టిని ఆకర్షించిన వ్యక్తి, ఇంగ్లాండ్ వికెట్ కీపర్ బెన్ ఫోక్స్. ఈ మ్యాచ్‌లో అతను వికెట్ కీపింగ్‌లో అరుదైన ఘనత సాధించాడు. సర్రే బౌలర్లపై వార్విక్‌షైర్ బ్యాట్స్‌మెన్ విరుచుకుపడుతూ భారీ స్కోరు నమోదు చేసినా, ఫోక్స్ మాత్రం స్టంప్స్ వెనుక తన ఖచ్చితమైన కీపింగ్ కసరత్తుతో ఒక్క బై కూడా ఇవ్వకుండా 160 ఓవర్లను పూర్తిచేశాడు. ఇది 2007 తర్వాత ఇంగ్లాండ్ గడ్డపై ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అత్యధిక ఓవర్ల బై లేని కీపింగ్ ప్రదర్శనగా నిలిచింది. ఈ ఘనతతో ఫోక్స్ తన పేరును క్రికెట్ చరిత్రలోకి లిఖించుకున్నాడు. గ్లౌస్టర్‌షైర్ తరఫున జాక్ రస్సెల్ 2002లో 167 ఓవర్ల పాటు బై ఇవ్వకుండా కీప్ చేసిన రికార్డును ఫోక్స్ 160 ఓవర్లతో తరువాతి స్థానాల్లో నిలిచాడు. ఆ తర్వాతి స్థానాల్లో కార్ల్ గజార్డ్, క్రిస్ రీడ్, పాల్ నిక్సన్, ఆర్చీ విక్హామ్ వంటి ప్రముఖ కీపర్‌లు చేసిన ప్రదర్శనల తర్వాత ఫోక్స్ ఈ అరుదైన జాబితాలోకి చేరారు. అంతర్జాతీయంగా చూస్తే, ఇప్పటికీ ఈ ఘనత 2008/09 షెఫీల్డ్ షీల్డ్‌లో విక్టోరియాపై 236 ఓవర్ల పాటు కీపింగ్ చేసిన క్రిస్ హార్ట్లీ పేరు మీద ఉంది. ఇక భారత్ విషయానికి వస్తే, 2021/22లో మిజోరాం తరఫున బీహార్‌పై 686-5 డిక్లరేషన్ సమయంలో కీపింగ్ చేసిన ఉదయ్ కౌల్ తరువాత ఈ ఘనత సాధించగలిగిన ప్రముఖ కీపర్‌గా ఫోక్స్ పేరు వినిపిస్తోంది. మ్యాచ్ విషయానికి వస్తే, సర్రే కెప్టెన్ రోరీ బర్న్స్ ఫీల్డింగ్ ఎంచుకోవడం పెద్ద తప్పుగా మారింది. వార్విక్‌షైర్ బ్యాట్స్‌మెన్ టామ్ లాథమ్ 184 పరుగులు చేస్తే, ఎడ్ బర్నార్డ్, 19 ఏళ్ల డెబ్యూటెంట్ జెన్ మాలిక్ 215 పరుగుల అజేయ భాగస్వామ్యంతో స్కోరును పైకెత్తారు. డిక్లరేషన్ తర్వాత సర్రే జట్టు 98-1తో సమాధానం ఇవ్వగా, ఫోక్స్ స్టంప్స్ వెనుక తన ఖచ్చితమైన ప్రదర్శనతో అద్భుతంగా మెరిశాడు. మొత్తం 27 అదనపు పరుగులు మాత్రమే వచ్చిన ఈ మ్యాచ్‌లో లెగ్‌బైలు, నోబాల్‌లు తప్ప, ఒక్క బై కూడా ఇవ్వకుండా ఫోక్స్ గ్లోవ్స్‌తో చూపిన క్రీడా నైపుణ్యం నిజంగా ప్రశంసనీయమైనది.



## టెస్టుల్లో కింగ్ కోహ్లీ రికార్డులివే..

టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. ఇది కోహ్లీ అభిమానులతో పాటు సగటు క్రికెట్ ఫ్యాన్స్ ను షాక్ కు గురి చేసింది. గత కొన్ని రోజులుగా జరుగుతున్న రూమర్లను నిజం చేస్తూ టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికాడు. తన రిటైర్మెంట్ గురించి విరాట్ కోహ్లీ సోషల్ మీడియాలో తెలియజేశాడు. ‘ సుమారు 14 ఏళ్ల క్రితం మొదటిసారి వైట్ జెర్సీ ధరించాను. ఈ ఫార్మాట్ లో నేను ఇంతకాలం కొనసాగుతానని అసలూ ఊహించలేదు. టెస్ట్ క్రికెట్ ఆడడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. నాకెన్నో పరీక్షలు పెట్టి పాఠాలు నేర్పించింది. ఈ ఫార్మాట్ తో నాకెన్నో మధురమైన జ్ఞాపకాలు, అనుభవాలు ఉన్నాయి. అలాంటి ఈ టెస్ట్ క్రికెట్ ను వదిలేయడమనేది చిన్న విషయం కాదు. కానీ నా నిర్ణయం సరైందనే అనిపిస్తోంది. టెస్ట్ క్రికెట్ కు నేను ఎంతో చేశాను. అలాగే నేను ఆశించిన దానికంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో దీన్ని నుంచి తప్పుకుంటున్నా. ప్రేమతో ఇక సైనింగ్ ఆఫ్’ అని కోహ్లీ తన రిటైర్మెంట్ సందేశంలో పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు 123 టెస్టుల్లో 46.9 సగటుతో 9230 పరుగులు సాధించాడు. ఇందులో 30 సెంచరీలు 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 254 నాటౌట్. ఈ ఫార్మాట్ లో కోహ్లీ మరో 770 పరుగులు చేసి ఉంటే 10 వేల పరుగులు మైలురాయిని చేరుకునే వాడు. టెస్ట్ క్రికెట్ లో ఇప్పటివరకు మొత్తం ముగ్గురు భారతీయ క్రికెటర్లు మాత్రమే 10వేల పరుగుల మైలురాయిని అందుకున్నారు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ ఈ జాబితాలో ఉన్నారు. కోహ్లీ కూడా ఈ జాబితాలో చేరుతాడని క్రికెట్ అభిమానులు భావించారు. కానీ అంతుకు ముందే కింగ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా 2014లో అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో కోహ్లీ మొదటి ఇన్నింగ్స్‌లో 115, రెండవ ఇన్నింగ్స్‌లో 141 పరుగులు సాధించాడు. భారత్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా, కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు సాధించిన భారత ఆటగాడిగా నిలిచాడు. 2014 నుంచి 2022 వరకు టెస్ట్ కెప్టెన్‌గా ఉన్నకింగ్ కోహ్లీ 68 మ్యాచ్‌లకు నాయకత్వం వహించాడు. ఇందులో 40 విజయాలు, 17 ఓటములు ఉన్నాయి. అతని విజయాల శాతం 58.82గా ఉంది. 2016లో ముంబైలోని వాంఖడే వేదికగా ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో కోహ్లీ (235 పరుగులు), జయంత్ యాదవ్ (104 పరుగులు) కలిసి ఎనిమిదో వికెట్‌కు 241 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇది భారత టెస్ట్ చరిత్రలో అత్యధిక ఎనిమిదో వికెట్ భాగస్వామ్యం.

## రోహిత్ బాటలోనే విరాట్.. టెస్టులకు గుడ్ బై

రోహిత్ శర్మ బాటలోనే టెస్టు క్రికెట్ నుంచి రిటైరవుతున్నట్లు ప్రకటించాడు స్టార్ క్రికెటర్ కోహ్లీ. ఇంగ్లాండ్ పర్యటనకు తనను ఎంపిక చేయొద్దని బీసీసీఐకి ముందుగానే సమాచారమిచ్చిన కోహ్లీ తాజాగా తన రిటైర్మెంట్‌ను అధికారికంగా ప్రకటించాడు. ఈ సమయంలో రిటైర్మెంట్ వద్దని బీసీసీఐ వారించినప్పటికీ.. కోహ్లీ పట్టించుకోలేదని తెలుస్తోంది. బ్రేకింగ్ న్యూస్ వచ్చింది. ఇంగ్లండ్ టూర్‌కు ముందు టెస్టులకు కింగ్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడు. 14 ఏళ్ల టెస్టు కెరీర్ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యధిక పరుగులు చేసిన నాల్గవ ఆటగాడిగా కోహ్లీ రిటైర్ అయ్యాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ తర్వాత టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసింది కోహ్లినే. 2011లో భారతదేశం వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన రెండు నెలల తర్వాత, అతను జమైకాలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. 2025 జనవరిలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన నూతన సంవత్సర టెస్ట్ సందర్భంగా అతను ఈ ఫార్మాట్‌లో చివరిసారిగా కనిపించాడు. 123 టెస్టుల్లో కోహ్లీ 46.85 సగటుతో 9,230 పరుగులు సాధించాడు. వాటిలో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు %-% 254 నాటౌట్. 2019లో దక్షిణాఫ్రికాతో పుణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఈ అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. “14 ఏళ్ల క్రితం మొదటిసారి టెస్టు క్రికెట్ జెర్సీ ధరించా. ఈ ఫార్మాట్ నన్ను ఇంత ముందకు నడిపిస్తుందని ఊహించలేదు. ఇది నాకు పరీక్షలు పెట్టి.. మంచి ప్లేయర్‌గా తీర్చిదిద్దింది. జీవితానికి సరిపడినన్ని లెసన్స్ నేర్పించింది. వైట్ జెర్సీలో ఆడటం నా మనసుకు ఎప్పుడూ ప్రత్యేకమే. నిశ్శబ్దమైన ఆనందం.. సుదీర్ఘమైన రోజులు.. ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉంటాయి. అలాంటి ఈ ఫార్మాట్‌ను వదిలేయడం మాములు విషయం కాదు. అయినే ఈ నిర్ణయం మంచిదిగానే అనిపిస్తుంది.



## భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన పోప్ లియో

భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణను పోప్ లియో ఆదివారం స్వాగతించారు. పోప్‌గా ఇటీవలే ఎన్నికైన లియో తన మొదటి ఆదివారం మధ్యాహ్నం ఆశీర్వాదం ఇచ్చారు. సెయింట్ పీటర్స్ బసిలికా లాగ్గియా నుంచి పోప్ లియో మాట్లాడుతూ ఈ కాల్పుల విరమణను స్వాగతించారు. అలాగే, ‘రాబోయే చర్చల ద్వారా, త్వరలో శాశ్వత ఒప్పందం కుదుర్చుకోవాలని నేను ఆశిస్తున్నాను’ అని తెలిపారు. అలాగే ఉక్రెయిన్‌లో న్యాయమైన, శాశ్వత శాంతిని నెలకొల్పడానికి పిలుపునిచ్చారు. గాజాలో తక్షణ కాల్పుల విరమణకూ పోప్ లియో పిలుపునిచ్చారు. గాజా, ఇజ్రాయిల్‌ల్లో ఉన్న బందీలను విడుదల చేసిన మానవతా సహాయం అందించాలని కోరారు. ‘ఇంకెప్పుడూ యుద్ధం వద్దు’ అని పోప్ స్పష్టం చేశారు. 80 ఏళ్ల క్రితం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, నేడు కూడా ప్రపంచాన్ని నాశనం చేస్తున్న సంఘర్షణలను పోప్ ఖండించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సంఘర్షణలను ‘ముక్కలుగా మూడో ప్రపంచ యుద్ధం’ అని పోప్ అభివర్ణించారు. అలాగే ఆదివారం మదర్స్ డే సందర్భంగా తల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆదివారం వాటికన్ సిటీ ప్రత్యేక కోలహాలంతో నిండిపోయింది. మార్చింగ్ బ్యాండ్లతో నిండిన జనసమూహం..అభినందనలు, సంగీతంతో వీధుల్లో సందడి చేసింది. చాలా మంది యాత్రీకులు తమ స్వదేశాల జెండాలను పట్టుకున్నారు. వివిధ ప్రత్యేక బృందాలకు పోప్ లియో శుభాకాంక్షలు తెలిపారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

## స్టోరీని మార్చేసిన లోకేష్



లోకేష్ కనకరాజ్.. ప్రస్తుతం సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్లలో ఒకడు. ఖైదీ, విక్రమ్ లాంటి చిత్రాలతో అతను తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం అతను సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా రూపొందిస్తున్న కూలీ సినిమాపై అంచనాలు మామూలుగా లేవు. అక్కినేని నాగార్జున, ఉపేంద్ర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం.. కోలీవుడ్లో తొలి వెయ్యి కోట్ల సినిమా అవుతుందనే అంచనాలు కూడా ఉన్నాయి. ఐతే రజినీతో సినిమా ఓకే అయినపుడు లోకేష్ ఆయనకు చెప్పిన ఇది కాదట. ముందు సూపర్ స్టార్‌కు ఓ కథ చెబితే.. ఆయనకు చాలా నచ్చిందని.. కానీ రెండు నెలల తర్వాత వెళ్లి ఆయనకు వేరే కథ చెప్పానని లోకేష్ తెలిపాడు.ముందు అనుకున్న కథ రజినీకి చాలా నచ్చినప్పటికీ.. ఆయనతో వేరే కథ చేస్తే బాగుంటుందని కూలీ స్క్రిప్ట్ రాశానని.. తాను కథ మార్చినా అభ్యంతర పెట్టకుండా రజినీ ఈ సినిమా చేశాడని లోకేష్ తెలిపాడు. కూలీ సినిమా చేస్తూ ప్రతి రోజూ రజినీ నుంచి జీవిత పాఠాలు నేర్చుకున్నట్లు లోకేష్ తెలిపాడు. తాను కూలీ లాంటి మల్టీస్టారర్ మూవీని ఆర్‌ఆర్‌ఆర్ తరహాలో మూడేళ్లు తీయలేనని.. ఎనిమిది నెలల్లోనే ఈ చిత్రం పూర్తయిందని.. ఐతే ఈ సినిమాలో కీలక పాత్రలు చేస్తున్న ఆర్టిస్టులందరికీ వేరే సినిమా చేయకుండా అదే లుక్‌లో ఉండాలని మాత్రం షరతు పెట్టానని లోకేష్ తెలిపాడు. తన తర్వాతి చిత్రం ఖైదీ-2నే అని ఖరారు చేసిన లోకేష్.. దాని తర్వాత విక్రమ్-2 ఉంటుందన్నాడు. విజయ్‌తో లియో-2 కూడా చేయాల్సి ఉందని, అలాగే రోలెక్స్ పాత్రతో స్టాండ్ అలోన్ మూవీకి కూడా ఐడియా రెడీ అయిందని లోకేష్ తెలిపాడు.

## మోహన్ లాల్ అరుదైన రికార్డు..



కేరళ సినిమాల ఆల్ టైం కలెక్షన్ల రికార్డులు తీస్తే.. అందులో మోహన్ లాల్ పేరు చాలా చోట్ల కనిపిస్తుంది. అక్కడ దశాబ్దాల నుంచి ఆయన ఇండస్ట్రీ హిట్లు కొడుతూనే ఉన్నారు. తన రికార్డులను తనే అధిగమించడం.. వేరే వాళ్ల రికార్డులనూ బద్దలు కొట్టడం ఆయనకు అలవాటైన విషయం. కేవలం నెల వ్యవధిలో రెండు భారీ బ్లాక్ బస్టర్లు ఇవ్వడం.. రికార్డులను సవరించడం ఆయనకే చెల్లింది. మార్చి నెలాఖర్లో వచ్చిన 'ఎల్-2: ఎంపురాన్'కు డివైడ్ టాక్ వచ్చినా సరే.. భారీ వసూళ్లు రాబట్టి మలయాళ సినిమాకు రూ.300 కోట్ల క్లబ్బును పరిచయం చేసింది. ఇంకో నెల రోజుల్లోపే పెద్దగా అంచనాలు లేకుండా వచ్చిన మోహన్ లాల్ మరో సినిమా 'తుడరుమ్' అద్భుతమైన టాక్ తెచ్చుకుని వసూళ్ల మోత మోగిస్తూ సాగిపోతోంది. విడుదలైన మూడు వారాలకు కూడా ఈ సినిమా జోరు తగ్గట్లేదు. 'తుడరుమ్' తాజాగా కేరళలో ఆల్ టైం హైయెస్ట్ గ్రాసర్ రికార్డును అందుకుంది. ఓవరాల్ కలెక్షన్ల రికార్డు 'ఎంపురాన్'దే కాగా.. ఇప్పుడు కేరళ వరకు అత్యధిక వసూళ్ల ఘనతను 'తుడరుమ్' సొంతం చేసుకుంది. ఈ చిత్రం ఇప్పటిదాకా కేరళలో రూ.90 కోట్ల వసూళ్లు రాబట్టింది. 2023లో వచ్చిన '2018' రూ.89 కోట్లతో నెలకొల్పిన రికార్డు ఇప్పుడు బద్దలైంది. 'ఎంపురాన్' రూ.86 కోట్లతో '2018' రికార్డుకు చేరువగా వచ్చినప్పటికీ త్రుటిలో రికార్డు కోల్పోయింది. కానీ 'తుడరుమ్' మూడో వారంలోనూ నిలకడగా వసూళ్లు సాధిస్తూ రికార్డును సొంతం చేసుకుంది. ఈ సినిమా ఓవరాల్ వసూళ్లు రూ.180 కోట్లకు చేరువగా ఉన్నాయి.

## ప్రభాస్, ఎన్టీఆర్‌లతో నటించలేను

కెరీర్లో ప్రస్తుత దశలో తాను రెబల్ స్టార్ ప్రభాస్, యంగ్ టైగర్ ప్రభాస్ లాంటి హీరోలతో నటించలేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు కమెడియన్ వెన్నెల కిషోర్. గత కొన్నేళ్లలో ఈ స్టార్ హీరోల రేంజ్ పెరిగిపోయిందని.. ఇమేజ్ మారిపోయిందని.. అలాంటి హీరోల సినిమాలో తనకు సరైన క్యారెక్టర్లు రాయడం సాధ్యం కాదని కిషోర్ తెలిపాడు. తాను అలాంటి స్టార్ల సినిమాల్లో హీరోల ఫ్రెండు పాత్రలు చేయాల్సి ఉంటుందని.. కానీ వాళ్ల ఇమేజ్ మారిన దృష్ట్యా తాను కామెడీ చేయలేనని.. వారి సినిమాల్లో తాను ఊరికే నిలబడి చూడడం తప్ప చేసేదేమీ లేదని అతను పేర్కొన్నాడు. 'సింగిల్' సినిమాలో తన పాత్రకు వస్తున్న స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేసిన కిషోర్.. మంచి కామెడీ టైమింగ్ ఉన్న శ్రీ విష్ణు వల్లే తన పాత్ర కూడా హైలైట్ అయిందని చెప్పాడు. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' సినిమా ప్రమోషన్లకు రాకపోవడం గురించి, దాని చుట్టూ నెలకొన్న వివాదం గురించి వెన్నెల కిషోర్ స్పందించాడు. "ఆ సినిమా విషయంలో తప్పు జరిగింది. నిజానికి నేనెప్పుడూ దర్శకుడిని కథ అడగను. ఏమో ఒకవేళ అడిగితే.. 'కమెడియన్‌వి నీకు కూడా కథ చెప్పాలా' అనే ఎక్స్‌ప్రెషన్ ఇస్తారేమో అని భయం. అందుకే నా ట్రాక్ వరకు చెబితే చాలంటా. ఆ సినిమా విషయంలోనూ అదే జరిగింది. దీంట్లో నాది చిన్న ఇన్వెస్టిగేటివ్ పాత్ర అని చెప్పారు. 7 రోజుల కాల్ షీట్స్ అడిగారు. అనన్య నాగళ్లతో పాటు మరో కుర్రాడు మెయిన్ లీడ్ అని చెప్పారు. ఆ పాత్ర నేను చేసి వచ్చాక గెటప్ శీను ఫోన్ చేసి ఈ సినిమాలో హీరో నువ్వేనట కదా అని అడిగాడు. దర్శకుడికి ఫోన్ చేసి అడిగితే అలాంటిదేమీ లేదన్నాడు.



## గర్ల్ ఫ్రెండ్ ఎప్పుడు వస్తుంది

సౌత్ లోనే కాదు బాలీవుడ్ లోనూ మంచి డిమాండ్ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్ రష్మిక మందన్న. యానిమల్, పుష్ప 2 ది రూల్, ఛావాతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లు అందుకున్నాక సల్మాన్ ఖాన్ సికందర్ రూపంలో తనకు మొదటి షాక్ తగిలింది. దానికి ఆమె కారణం కాకపోయినా గోల్డెన్ లెగ్ గా దూసుకుపోతున్న టైంలో కండల వీరుడిచ్చిన ఫ్లాప్ పంటి కింద రాయిలా అడ్డం పడింది. అందులోనూ తనది చనిపోయే పాత్ర కావడం అభిమానులను మరింత బాధ పెట్టింది. వచ్చే నెల 20 విడుదల కాబోయే కుబేరలో ధనుష్ సరసన కనిపించనుంది. శేఖర్ కమ్ముల దర్శకుడు కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.ఇదంతా ఓకే కానీ రష్మిక మందన్న టైటిల్ రోల్ పోషించిన ది గర్ల్ ఫ్రెండ్ రిలీజ్ గురించి ఎలాంటి అప్డేట్ లేకపోవడం ఫ్యాన్స్ ని ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకంటే టీజర్ వచ్చి నాలుగు నెలలు దాటేసింది. విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ తో గత డిసెంబర్ లోనే లాంచ్ చేశారు. తర్వాత సైలెంట్ అయిపోయారు. చిలాసౌ, మన్మథుడు 2 ఫేమ్ రాహుల్ రవీంద్రన్ దీనికి దర్శకత్వం వహించారు. అల్లు అరవింద్ సమర్పకులుగా వ్యవహరించిన గర్ల్ ఫ్రెండ్ కి ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా ఉన్నారు. ఇటీవలే రిలీజైన శ్రీవిష్ణు సింగల్ నిర్మించిన గీతా ఆర్ట్స్ బ్యానర్ పైనే ఇది రూపొందింది. బడ్జెట్ భారీది కాకపోయినా, విఎఫెక్స్ అంతగా అవసరం లేకపోయినా ది గర్ల్ ఫ్రెండ్ ఇంత ఆలస్యం కావడం ఆశ్చర్యమే. షూటింగ్ అయిపోయిందని, కొంచెం ప్యాచ్ వర్క్ మినహా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి కావస్తోందని అంతర్గత సమాచారం. కొంత భాగం రీ షూట్ తో పాటు ఓటిటికి సంబంధించిన డీల్ లేటవ్వడం వల్ల విడుదల తేదీ నిర్ణయించుకోలేకపోయారని అంటున్నారు.



## ఆ దర్శకుడు.. ఎనిమిదేళ్లకు మళ్లీ

తొలి సినిమాతో ప్రతిభ చాటిన దర్శకుడికి అవకాశాలకు లోటు ఉండదు. సినిమా ఓ మోస్తరుగా ఆడితే చాలు.. నిర్మాతలు క్యూ కట్టేస్తుంటారు. ఫస్ట్ ఛాన్స్ అందుకోవడమే కష్టం కానీ.. రెండో సినిమా కోసం పెద్దగా ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. కానీ ఒక యువ దర్శకుడు మాత్రం తొలి సినిమాతో మెప్పించి కూడా రెండో అవకాశం కోసం ఎన్నో ఏళ్ల పాటు నిరీక్షించాల్సి వచ్చింది. ఏకంగా ఎనిమిదేళ్లకు కానీ అతను సెకండ్ ఛాన్స్ అందుకోలేకపోయాడు. ఆ యువ దర్శకుడే ఆర్ఎస్ నాయుడు. ఇతను సుధీర్ బాబు చిత్రం 'నన్ను దోచుకుందువటే'తో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. ఆ సినిమాకు మంచి రివ్యూలు వచ్చాయి. బాక్సాఫీస్ దగ్గర ఓ మోస్తరు విజయాన్నందుకుంది. సుధీర్ బాబును చాలా బాగా ప్రెజెంట్ చేశాడని.. రొమాన్స్, కామెడీ, ఎమోషన్లను బాగా పండించాడని నాయుడు పేరు తెచ్చుకున్నాడు. తన రెండో చిత్రం ఒక స్టార్‌తో ఉంటుందని, పెద్ద ప్రొడక్షన్ హౌస్ నిర్మించబోతోందని వార్తలు కూడా వచ్చాయి. ఇండస్ట్రీలో తనకు మంచి డిమాండ్ ఏర్పడిందని కూడా చెప్పుకున్నారు. కానీ ఏమైందో ఏమో.. నాయుడు తర్వాత కనిపించకుండా పోయాడు. తన రెండో సినిమా గురించి ఊసే లేకపోయింది. అందరూ తనను మరిచిపోయిన సమయంలో మళ్లీ తన తొలి చిత్ర కథానాయకుడు సుధీర్ బాబుతోనే కొత్త సినిమాను అనౌన్స్ చేశాడిప్పుడు. ప్రస్తుతం టాలీవుడ్లో మోస్ట్ హ్యాపెనింగ్ బేనర్స్‌లో ఒకటైన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తోంది. డెబ్యూలో మాదిరి ఈసారి సాఫ్ట్ సినిమా తీయట్లేదు నాయుడు.



## నాకా.. మృణాల్‌తో పెళ్లా?

టాలీవుడ్లో బాగా లో ప్రొఫైల్ మెయింటైన్ చేసే హీరోల్లో సుమంత్ ఒకడు. అతను మీడియా, సోషల్ మీడియాలో అస్సలు కనిపించడు. దీనికి తోడు చాలా ఏళ్ల నుంచి తన సినిమాలు కూడా సరిగా ఆడకపోవడంతో లైమ్ లైట్లో లేకుండా పోయాడు. తన ఫిల్మ్, పర్సనల్ లైఫ్ గురించి పెద్దగా చర్చ ఉండదు. ఐతే సుమంత్ ఇప్పుడు 'అనగనగా..' అనే ఓ ఇంట్రెస్టింగ్ మూవీతో ప్రేక్షకులను పలకరించబోతున్నాడు. ఈ నెల 15 నుంచి ఈటీవీ విన్‌లో ఈ సినిమా నేరుగా స్ట్రీమ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో మీడియాకు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు సుమంత్. ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. మృణాల్ ఠాకూర్‌తో సుమంత్ పెళ్లంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి అడిగితే అతను షాకైపోయాడు. ఒక హీరో, హీరోయిన్ కొంచెం సన్నిహితంగా ఉన్న ఫొటో కనిపిస్తే చాలు.. జనాలు రకరకాల కథలు అల్లేస్తారు. అలాగే సుమంత్, మృణాల్ కలిసి ఉన్న ఫొటో చూసి ఇలాంటి ప్రచారానికే తెర తీశారు. దీని గురించి సుమంత్ క్లారిటీ ఇచ్చాడు. తాను మృణాల్‌తో కలిసి 'సీతారామం' సినిమా చేశానని.. ఆ టైంలో ప్రమోషన్ల సందర్భంగా దిగిన ఫొటో అదని.. అంతకుమించి పర్సనల్‌గా తమ మధ్య ఏమీ లేదని సుమంత్ స్పష్టం చేశాడు. తమ గురించి ఇలాంటి ప్రచారం జరుగుతోందని తనకు తెలియదంటూ షాకయ్యాడు సుమంత్. ఇక తనకు సినిమాలు తప్ప ఏమీ తెలియదని.. ఉన్న సినిమాలేవో చేసుకుంటూ.. సంపాదించిన డబ్బులను జాగ్రత్తగా ఇన్వెస్ట్ చేసుకుంటూ సింపుల్‌గా జీవితాన్ని గడిపేస్తానని సుమంత్ తెలిపాడు.



## ముగ్గురు స్టార్ల కలయిక

కాంబోలు సెట్ చేయడంలో, అరుదైన కలయికలు చేసి చూపించడంలో రాజమౌళి తర్వాతే ఎవరైనా. ఇవాళ లండన్ లో ఆర్‌ఆర్‌ఆర్ లైవ్ కన్సర్ట్ జరగబోతోంది. రాయల్ ఆల్బర్ట్ హాల్ లో భారీ ప్రేక్షకుల మధ్య జరిగే ఈ గ్రాండ్ ఈవెంట్ కి రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్, జక్కన్నతో పాటు పలువురు కీలక సభ్యులు హాజరు కాబోతున్నారు. అసలు విశేషం ఇది కాదు. వీళ్ళతో పాటు సూపర్ స్టార్ మహేష్ బాబు జట్టు కట్టనున్నాడు. ఈ మేరకు అక్కడికి చేరుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. ఒకే పార్టీలో ఈ ముగ్గుర్ని చూశాం కానీ బయట పబ్లిక్ స్టేజిని పంచుకోవడం మాత్రం ఇదే మొదటిసారని చెప్పాలి. అందుకే స్పెషల్ కానుంది.ఎస్ఎస్ఎంబి 29లో నటించడం వల్లే మహేష్ హాజరుకు కారణం కావొచ్చు కానీ నిజానికి అవసరం లేదనుకుంటే డ్రాప్ అవ్వొచ్చు. కానీ ఆర్‌ఆర్‌ఆర్ ని ఇష్టపడిన సాటి హీరోగా తన ప్రెజెన్స్ మరింత గ్లామర్ ని తీసుకొస్తుందని భావించి ఎస్ చెప్పారు. ఈవెంట్ కి సంబందించిన లైవ్ కవరేజ్ మనకు చూసే అవకాశం లేదు కానీ ఫోటోలు, వీడియోలు వచ్చేస్తాయి కాబట్టి అక్కడ చూసుకోవచ్చు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి ఆధ్వర్యంలో జరగబోయే ఈ మ్యూజికల్ గ్రాండియర్ గతంలో జరిగిన బాహుబలి తరహాలోనే లైవ్ ఆర్కెస్ట్రాతో ఉంటుంది. నాటు నాటు పాటను ప్రత్యక్షంగా ఎలా రికార్డింగ్ చేశారో చూడొచ్చు. ఇలాంటి జ్ఞాపకాలు ఫ్యాన్స్ కు ప్రత్యేకంగా గుర్తుండిపోతాయి.